


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 13 జూలై 2024 11పేజీలు

# ప్రమాదాలకు నెలవు..
# కోతిరాంపూర్ రోడ్డు

- విరివిగా ప్రమాదాలు... పలువురు మృత్యువాత
- అస్తవ్యస్తంగా ప్రయాణం...చర్యలు శూన్యం



ప్రమాదాలు జరుగు యూటర్న్


రోడ్డుకు అడ్డుగా ఉన్న ఐలాండ్

సూర్య కరీంనగర్ ప్రతినిధి

ఆ రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారింది. నిత్యం రద్దీగా ఉండే కరీంనగర్ పట్టణంలోని కోతిరాంపూర్ హైదరాబాద్ రోడ్డుపై ప్రయాణించాలంటేనే వాహనదారులకు గుబులు పుడుతుంది. హైదరాబాద్ నుండి కరీంనగర్ వచ్చే వాహనాలు అతివేగంగా రావడంతో నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిపై ప్రమాదాలు జరిగి పలువురు మృత్యువాత పడుతున్నారు. ఎక్కువగా వాణిజ్య వ్యాపారాలు జరిగే ఈ ప్రదేశంలో నిత్యం అధిక సంఖ్యలో వాహనాలు రోడ్డుకు ఇరువైపులా నిలుపడం జరుగుతుంది. ఇలా రోడ్డును వాహనాలు ఆక్రమించడంతో రహదారిపై వెళ్లే వాహనాలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది. దీనికి తోడు రాత్రివేళ సరియైన రహదారి సూచికలు హెచ్చరికలు లేకపోవడంతో యూటర్న్ వద్ద నుండి ఒక్కసారిగా వాహనాలు రోడ్డు పైకి రావడంతో ఎదురుగా వస్తున్న వాహనాలను గమనించకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

2లో

### అబార్షన్ల రాకెట్‌లో
# ‘మిస్’ అయ్యిందెవరు..!?

**- కఠిన చర్యలు తీసుకుంటేనే అక్రమ దందాకు అడ్డుకట్ట**



సూర్య, హుజురాబాద్

తెలంగాణ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన హుజురాబాద్ డివిజన్లోని అక్రమ అబార్షన్ల దందా మొత్తం బయటికి రావాలంటే పోలీసులు, వైద్యశాఖ అధికారులు సమగ్ర విచారణ చేసి ‘ కూపీ ‘ లాగితే మరిన్ని నిజాలు బట్టబయలు అయ్యే అవకాశం ఉంది. హుస్నాబాద్ కు చెందిన ఓ మహిళ ఫిర్యాదుతో రంగంలో దిగిన హుస్నాబాద్ పోలీసులు విచారణ జరిపితే హుజురాబాద్ పట్టణంలోని మాధవి నర్సింగ్ హోమ్ చేస్తున్న చీకటి (అక్రమ అబార్షన్లు) దందా వెలుగులోకి వచ్చింది.

2లో




# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

**- మరొకరికి తీవ్ర గాయాలు**

సూర్య కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్ పట్టణంలో గల కోతి రాంపూర్ వద్ద శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి దుర్మరణం చెందాడు. మరొక(మిగతా 2లో)


మృతుని ఫైల్ పోటో





### మూడు నెలల వ్యవధిలో
# అన్నాచెల్లెల ఆత్మహత్య



సూర్య వేములవాడ

2లో



# ప్రమాదాలకు నెలవు.... కోతిరాంపూర్ రోడ్డు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఇటీవల కాలంలో ద్విచక్ర వాహనదారుడు మరణించడం, ఆర్టీసీ బస్సు తగిలి మరొకరు మృతి చెందారు. తాజాగా శుక్రవారం ఉదయం రోడ్డుపై నిలిపి ఉన్న వాహనాన్ని వేగంగా వస్తున్న వాహనదారులు వెనుక నుండి ఢీ కొట్టడంతో ఒకరు మృతి చెందారు. మరొకరు తీవ్ర గాయాల పాలయ్యారు. రహదారిపై పార్కింగ్ చేయకుండా పోలీసులు చర్యలు చేపట్టకపోవడంతో ఇష్టానుసారంగా పార్కింగ్ చేయడంతో ఇలా ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీనికి తోడు రోడ్డు దాటే ప్రాంతంలో ఎలాంటి జీబ్రా క్రాసింగ్ సూచికలు లేకపోవడంతో రోడ్డు దాటేటప్పుడు చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని.. పలువురు గాయాలపాలు అయ్యి... ఇబ్బందులు కలుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. రోడ్డు దాటాలంటేనే భయంతో కూడుకున్న పరిస్థితి కలుగుతుందని వారు అంటున్నారు. ఏది ఏమైనా పోలీసులు వాహనాలను నిలిపి వేయకుండా జాగ్రత్తలు తీసుకొని.. సూచికలను రోడ్డు భద్రత చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానిక ప్రజలు కోరుతున్నారు.



### ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టండి



**- మాసం గణేష్... బీజేపీ నాయకుడు**

కోతి రాంపూర్ లోని యూటర్న్ వద్ద రోడ్డు దాటుతుండగా సరైన సూచికలు, జీబ్రా క్రాసింగ్ సూచికలు లేకపోవడంతో ఒక్కసారిగా ఎదురుగా వస్తున్న వాహనాలు ఢీకొట్టడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి .కావున అధికారులు తగిన చర్యలు చేపట్టి ప్రమాదాలను నివారించాలి.

# అబార్షన్ల రాకెట్ లో ' మిస్ ' అయ్యిందెవరు... !?

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ డివిజన్ పరిధిలో హుజురాబాద్, జమ్మికుంట ప్రాంతాలలో భ్రూణ హత్యలు ఎక్కువగా జరుగుతాయనే ప్రచారం ఉంది. గతంలోనూ అనేక సార్లు అధికారులు ప్రైవేట్ ఆసుపత్రులపై దాడులు చేసినప్పటికీ అవి ఎలాంటి ఫలితాలు సాధించలేదు. కాగా కొన్నాళ్ల క్రితం జమ్మికుంటలో ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో ఒక ప్రైవేటు ఆసుపత్రిని సీజ్ చేసిన సంఘటన తెలిసిందే. తాజాగా హుస్నాబాద్ పోలీసుల విచారణలో హుజురాబాద్ కు చెందిన మాధవి నర్సింగ్ హోమ్, యజమాని కర్ర పాపిరెడ్డి, ఆర్.ఎం.పి. రావుల సత్యనారాయణ, సిబ్బంది రజిత పాత్ర బట్టబయలు కావడంతో వారిని హుస్నాబాద్ పోలీసులు రిమాండ్ కి తరలించారు. కాగా ఈ సంఘటనలో ఒక ప్రభుత్వ వైద్యురాలి పాత్ర ఉందని ప్రచారంలో వచ్చినప్పటికీ తరువాత ఆమె పేరు లేకుండానే ముగ్గురు మాత్రమే బాధ్యుల్ని చేస్తూ వారిని రిమాండ్కు పంపారు. అక్రమ అబార్షన్లు చేయాలంటే ఎవరో ఒక డాక్టరు అవసరం కదా... మరి అలాంటప్పుడు డాక్టరు ప్రస్తావన మొదట వచ్చినప్పటికీ తర్వాత ఎందుకు రాలేదో.... అని ప్రజలు చర్చించుకుంటున్నారు. వైద్యురాలిని తప్పించడానికి ఎవరైనా తమ పలుకుబడిని ఉపయోగించారా అని పలువురు సందేహ పడుతున్నారు. కేవలం మాధవి నర్సింగ్ హోమ్ లోనే ఈ అక్రమ అబార్షన్ల దందా జరుగుతుంది అనుకుంటే పొరపాటని , హుజురాబాద్, జమ్మికుంటలలో ఆర్ఎంపీల సహాయంతో రహస్యంగా కొనసాగుతుందని ప్రచారంలో ఉంది. పలు నర్సింగ్ హోమ్లలో రహస్యంగా హుజురాబాద్ బస్టాండ్ లో ఆరు నెలల పసికందును పారవేసిన సంఘటన, సూపర్ బజార్ ఏరియాలో డ్రైనేజీలో పసికందును వేసిన సంఘటనలు లాంటివి ఎన్నో జరిగాయి. వాస్తవాలు బయటికి రావాలంటే పోలీసులు మరింత లోతుగా విచారణ జరిపితే వీరితో పాటు ఇతర ఆస్పత్రుల బండారం బయటపడుతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

**-వారసుడు కావాలనే...**

గర్భం దాల్చిన మహిళ తన కడుపులో పెరుగుతున్నది ఆడపిల్ల అని తెలియగానే కడుపులోనే ఆ ఆడపిల్లను నులిమేస్తున్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరమని బోర్డులు ప్రైవేటు ఆసుపత్రుల్లో, స్కానింగ్ సెంటర్లలో కనపడుతున్నప్పటికీ వారే చట్టాన్ని ఉల్లంఘించి డబ్బుకు ఆశపడి ఆడ మగ తెలుపుతున్నారు. దీంతో వారసుడు కావాలని పలువురు ఆడపిల్ల అనగానే కడుపులోనే చిదిమేస్తున్నారు. హుజురా బాద్ జమ్మికుంట లలో నర్సింగ్ హోమ్లు 18, పాలీ క్లినిక్ లో 6, కంటి ఆసుపత్రులు 4, పిల్లల ఆసుపత్రులు 9, చర్మ దవాఖానాలు 2, పంటి దవఖానలు 5 ఉన్నట్లు ప్రభుత్వ రికార్డులలో నమోదయ్యాయి. మరికొన్నింటిని ఇటీవల దరఖాస్తు చేసుకుంటున్నారు. ఆర్ఎంపీల సహాయంతో డబ్బుపై ఆశతో చట్టాన్ని ఉల్లంఘించి అక్రమ అబార్షన్ల దందా జరుపుతున్న ఆసుపత్రులపై పోలీసులు అధికారులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవడమే కాకుండా ఆసుపత్రులు సీజ్ చేస్తే కొంత నైనా ఇలాంటి అక్రమ దందాకు చెక్ పడుతుందని ప్రజలు భావిస్తున్నారు. ఇప్పటికైనా వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు కళ్ళు తెరిచి సాధారణ తనిఖీలతో పాటు ఆకస్మిక తనిఖీలు చేస్తే కొంత ప్రయోజనం కనబడుతుందని ప్రజలు అంటున్నారు. జిల్లా వైద్యశాఖ పరువు నిలువునా తీసిన ఈ సంఘటనపై డిఎం అండ్ హెచ్ ఓ సీరియస్ గా తీసుకొని తనిఖీలు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# అక్రమ అబార్షన్లు చేసిన నర్సింగ్ హోమ్ సీజ్

**- భ్రూణ హత్యలపై ప్రభుత్వం సీరియస్ - నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు**

**- జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ సుజాత**

**సూర్య, హుజురాబాద్.**

అక్రమ అబార్షన్లు చేస్తూ సమాజానికి తలవంపులు తెచ్చిన హుజురాబాద్ పట్టణంలోని శ్రీ మాధవి నర్సింగ్ హోమ్ ను కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం రాత్రి జిల్లా వైద్య శాఖ అధికారులు సీజ్ చేశారు. తెలంగాణలోనే సంచలనం కలిగిన భ్రూణ హత్యలపై ప్రభుత్వం సీరియస్ కావడంతో హుటాహుటిన జిల్లా వైద్య శాఖ అధికారీ డాక్టర్ సుజాత, ఎం సి హెచ్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సనా జువేరియా, హుజురాబాద్ డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ బి. చందు లు పోలీసుల సహాయంతో పట్టణంలోని శ్రీ మాధవి నర్సింగ్ హోమ్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి రికార్డులను తనిఖీ చేశారు. స్కానింగ్ రూమ్ ,ల్యాబ్ , బెడ్స్ ఇతర గదులను తనిఖీ చేసి నిబంధనల ప్రకారం లేవని గుర్తించారు. ఆస్పత్రి ముందు ప్రదర్శించిన డాక్టర్ల పేర్లు, ఆసుపత్రికి వచ్చే డాక్టర్ల పేర్లకు సరిపోవడంలేదని తేలింది. రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసిన డాక్టర్లకు బదులుగా వేరే వారు వస్తున్నారని స్పష్టమైనది. బాత్రూములు, రోగులు ఉండే గదులు ఇతర గదులు సక్రమంగా లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆస్పత్రి నిర్వహణ సక్రమంగా లేకపోవడమే కాకుండా, రికార్డులు కూడా పూర్తి చేయకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఏమండిచ్చివో డాక్టర్స్ సుజాత మాట్లాడుతూ... డి ఆర్ ఏ చట్టం ప్రకారం ఆసుపత్రులు నిర్వహించుకోవాలని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఏ ప్రైవేటు ఆసుపత్రులు నడుపుతున్నట్లు ఆరోపణలు వస్తే వాటిని సీట్ చేయడానికి వెనుకాడేది లేదని అన్నారు. అక్రమ అబార్షన్ల రాకెట్ లో ముగ్గురు అరెస్టై రిమాండ్ కు వెళ్లారని, ఈ ప్రక్రియలో పాల్గొన్న వైద్యురాలు ఎవరు అనేది విచారణ జరుగుతుందని ఆమె తెలిపారు. విచారణ అనంతరం సదరు డాక్టర్ పై శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. హుజురాబాద్ జమ్మికుంట ప్రాంతాలలోని ఆసుపత్రుల యజమానులు నిబంధనల ప్రకారం నడపలేకపోతే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె అన్నారు. జిల్లాలో,



హుజురాబాద్ డివిజన్లో ఆస్పత్రుల తనిఖీ కోసం ప్రత్యేక బృందాలు పరిశీలన చేస్తాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా ఆఫీసర్ రంగారెడ్డి, జిల్లా స్టాటిస్టికల్ ఆఫీసర్ కాంతారావు , హుజురాబాద్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సాజిద్ హుస్సేన్ డిస్టిక్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

**-శ్రీ దుర్గా ఆసుపత్రి తనిఖీ**

హుజురాబాద్ పట్టణంలోని మాధవి నర్సింగ్ హోమ్ తనిఖీ అనంతరం పక్కనే ఉన్న శ్రీ దుర్గా ఆసుపత్రిని డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సుజాత, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందులు తనిఖీ చేశారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

**(మొదటి పేజి తరువాయి)**

వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి.పోలీసుల వివరాలు ప్రకారం కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్ గ్రామానికి చెందిన పోలడి సాయి కుమార్ (26),అతని స్నేహితుడు కత్తిర్లి అరవింద్(23) తెల్లవారు జామున ద్విచక్ర వాహనంపై అల్గునూర్ నుండి కరీంనగర్ వెళ్తున్న క్రమంలో కోతి రాంపూర్ చౌరస్తా వద్ద పక్కకు రోడ్డుపై నిలిచి ఉన్న డీసీఎం వ్యాను వెనుక నుండి వచ్చి ఢీ కొట్టినారు. దీంతో సాయికుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. అరవింద్ కు తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు ఒకటవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# మూడు నెలల వ్యవధిలో అన్నాచెల్లెల ఆత్మహత్య

**సూర్య వేములవాడ**

వేములవాడ గ్రామీణ మండలం నూకలమర్రి గ్రామంలో పక్కింటి అన్నాచెల్లెలతో ప్రేమలో పడి మూడు నెలల వ్యవధిలో అన్నా చెల్లెలు ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పాలకుర్తి లింగయ్య, పద్మలకు ప్రశాంత్(22) నవ్య (20) ఇద్దరు సంతానం. నవ్యకు గత సంవత్సరం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తితో వివాహం జరిగింది. నూకల మర్రి గ్రామానికి చెందిన యువకుడితో ప్రేమ వ్యవహారంలో ఆమె పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. ఆ యువకుడి చెల్లితో నవ్య అన్నయ్య ప్రశాంత్ ప్రేమించాడు. పెద్దలకు తెలియడంతో ప్రేమ విఫలమవుతుందనే మనస్థాపంతో ఐదు రోజుల క్రితం పురుగుల మందు తాగి ఆత్మ హత్యాయత్నానికి పాల్పడ్డాడు, చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. ప్రియురాలు ఇంటి ముందు మృతదేహంతో కుటుంబ సభ్యులు, బంధువులు ఆందోళన చేపట్టారు. వారి కూతురు, కొడుకు కారణంగానే 3 నెలల్లోనే తన కూతురు నవ్య, కుమారుడు ప్రశాంత్ చనిపోయారని ఆరోపించారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి బాధిత కుటుంబ సభ్యులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినా మృతదేహాన్ని తరలించ పోవడంతో నూలకమర్రి గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# అంగన్వాడీ కేంద్రంలో అన్న ప్రాసన

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల ంలోని మన్నెంపల్లి గ్రామంలో శు క్రవారం అంగన్వాడీ కేంద్రం లో ఫ్రై డే సభ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్ర మనికి స్పెషల్ ఆఫీసర్ కిరణ్, అంగన్వాడీ సూపర్ వేజర్ పద్మ, పంచాయతీ కార్యదర్శి దేవరకొండ శ్రీనివాస్, నాయకులు రావుల శ్రీనివాస్ గౌడ్, పాలుగొని వారు మాట్లాడుతూ పిల్లల తల్లులకు, వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పిల్లలకు ఇచ్చే పోసకల పై వారికి అవగాహనా చేయడం జరిగింది.అంగన్వాడీ కేంద్రం లో వచ్చే బాలామృతం, ఎగ్స్, పప్పులు, పాలు, పిల్లలకు, తల్లులకు, ఎంతో బలానికి ఉపయోగ పడుతాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని అశోద అఖిల, బూడిద సబితా పిల్లలకు అన్న ప్రాసన చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్స్ గుంటి అండాలు, సేనాపతి సుభద్ర, కారోబార్ అశోద సురేష్, తల్లులు కందుకూరి జ్యోతి, బూడిద స్రవంతి, కొయ్యడ పావని, కొలిపాక రమ్య, బినపల్లి అనూష, బినపల్లి మమత, నాంపల్లి శ్రీలత,రజిత, పోతూగంటి సరస్వతి,బినపల్లి రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం కందుగుల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బదిలీ పై వెళ్లిన టీచర్లకు ఘన సన్మానం జరిగింది. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన తూపురాని నందన, మాధవరపు శారదా రావులను ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రగతి కోసం ఉపాధ్యాయులు చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మహేందర్ రెడ్డి, ఎస్ఎంసి చైర్ పర్సన్ రొంటాల హేమలత, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ మేడిపల్లి అనిత, మాజీ ఉప సర్పంచ్ బెల్లి రాజయ్య, ఎలగందుల మమత, గూళ్ల సమ్మయ్య, చెన్నూరి నాగిరెడ్డి, ఓరుగంటి తిరుపతి, లక్కీరెడ్డి ఆగారెడ్డి, చందా విజయలక్ష్మి, వొరెం శ్యామల, బానోతు వీరన్న నాయక్, గాజుల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# చనిపోయిన జీవాలకు నష్ట పరిహారం అందించాలి

**- గ్రామాల్లో కుక్కల బెడద లేకుండా చూడాలి - జీఎంపియస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాల్వ సురేష్ యాదవ్**

**సూర్య, గన్నేరువరం**

కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం మైలారం గ్రామంలో 30 గొర్రెలు మృత్యువాత పడ్డాయని విషయం తెలుసుకుని శుక్రవారం రోజున గొర్రెలు,మేకల పెంపకదారుల సంఘంGMPS )కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మైలారం గ్రామాన్ని సందర్శించడం జరిగింది. (GMPS )జిల్లా ప్రధాన కార్యదర్శి కాల్వ సురేష్ యాదవ్ మాట్లాడుతూ గురువారం మధ్యాహ్నం సమయంలో గొర్ల కాపరే వృత్తి గా జీవిస్తున్నటు వంటి మర్రి తిరుపతి గొర్లను మేతకు వదిలి మానేరు పరివాహక ప్రాంతంలో మేపుతుండగా ఒక్కసారిగా కుక్కల గుంపు గొర్రెల మందపై పడడంతో ఉక్కిరిబిక్కిరి అయిన గొర్రెలు 100 వరకు నీటి ప్రవాహంలోకి వెళ్లాయని వాటికి బయటకు వచ్చే అవకాశం లేకపోవడం లోతైన నీటి ప్రవాహం లోకి వెళ్లడంతో గొర్ల కాపరి



తిరుపతి చుట్టుపక్కల వారికి అరుపుల ద్వారా సమాచారం తెలపడంతో గమనించిన చేపలు పట్టే మత్స్యకారులు చుట్టుపక్కల వున్న యాదవ కులస్తులు కుక్కలను తరిమి నీట మునిగిన గొర్రెలను చేపలు పట్టే తెప్పల సహాయంతో 70 వరకు జీవాలను బయటకు లాక్కొని వచ్చారని వారు అందుబాటులో లేకుంటే పెద్ద మొత్తంలో నష్టం జరిగేదని అయినా కూడా30 గొర్రెలు వరకు గొర్రెలు గల్లంతు అయ్యాయని తీవ్ర నష్టమే జరిగిందని నిరుపేద అయినటువంటి గొర్ల కాపరి తిరుపతి కి ప్రభుత్వం తరఫున నష్టపరిహారం కింద సహాయం అందించాలని అలాగే గ్రామాల్లో కుక్కల బెడద లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం వెటర్నరీ డాక్టర్ల బృందం డాక్టర్ కే డి,సాంబరావు ఆధ్వర్యంలో గాయపడిన జీవాలకు చికిత్సను అందించి గొర్ల కాపరులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు మేకల పెంపకదార్ల సంఘం ( జీఎంపిఎస్) జిల్లా అధ్యక్షుడు పొనగాని మహేష్ యాదవ్, ఉపాధ్యక్షులు జీల ఎల్లయ్య యాదవ్ ,మండల అధ్యక్షుడు మీసం రాములు యాదవ్, దుడ్డు నాగరాజు యాదవ్, వెటర్నరీ అసిస్టెంట్ అభిషేక్ రెడ్డి, దేవయ్య, నాయకులు తమ్మణవేణి శ్రీనివాస్ యాదవ్,మర్రి తిరుపతి యాదవ్ ,మర్రి వెంకటమల్లు యాదవ్, పేరం ముత్తయ్య యాదవ్, మడికంటి అశోక్ యాదవ్ ,దుడ్డు రాజయ్య యాదవ్ ,దుడ్డు పరశురాములు యాదవ్ ,నూకల రవి, నూకల శీను యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో గోరింటాకు మహోత్సవం

**సూర్య, చొప్పదండి**



సాయి మహిళా సేవా సమితి దండె లావణ్య అద్వర్యంలో ఆషాఢమాసం సందర్భంగా సాయిబాబా మందిరంలో గోరింటాకు మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. గౌరిదేవే గోరింటాకు అవతారంలో వచ్చిందని ఆషాఢంలో గోరింటాకు పెట్టుకుంటే అన్ని విధాల ఆరోగ్య సమస్యలు నశించుతాయని శాస్త్రంలో చెప్పబడిందని భక్తుల విశ్వాసం ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ గుర్రం హన్మంతరెడ్డి మాట్లాడుతూ మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన సేవా సమితి బృందాన్ని అభినందించారు. ప్రతి ఒక్కరు గోరింటాకు పెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు దండె లావణ్య, కటకం రమాదేవి, దూస లావణ్య, పిట్టల పద్మావతి, మంద విజయ, బ్రహ్మణపెల్లి లత, దూస అరుణ, వెంగళ భారతి, దండె జమున, కావ్య, కొత్తపెల్లి విజయలక్ష్మి, మంజుల, గోలి పద్మ, గోరంటల శశిరేఖ, చెటుపెల్లి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ పై వెళ్తున్న బ్యాంక్ ఉద్యోగులకు సన్మానం

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి పట్టణ కేంద్రం లోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అధికారులు ఎం. అర్పిత, ఎస్. వెంకటేశ్వర్లు బదిలీ పైన వెళ్తున్న సందర్భంగా కొలిమికుంట గ్రామస్తులు వారిని శాలువా కప్పి స్వీట్స్ తినిపించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ నెరుమట్ల మల్లేశం, వెంకట్ రెడ్డి, చొక్కళ్ల కనకయ్య, మాజీ ఎంపీటీసీ తోట కోటేశ్,ప్యాక్స్ డైరెక్టర్ సత్తు నర్సయ్య, పంజాల కొమురెల్లి, సత్తు లక్షమయ్య,పోగుల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి


**సూర్య, వీణవంక**



గ్రామీణ ప్రాంతాల్లో ఉండే పేద లను దృష్టిలో పెట్టుకొని మెరు గైన వైద్య సేవలు అందించాలని ఐఎమ్ఐ ప్రెసిడెంట్ డా.ఎ. సుధాకర్, నటరాజ్ పాలి క్లినిక్ నిర్వాహకులకు సూచించారు. వీణవంక మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నటరాజ్ పాలి క్లినిక్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా జమ్మికుంట ఐఎమ్ ప్రెసిడెంట్ డా.ఎ. సుధాకర్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని పేద ప్రజలకు అందుబాటులో ఉండటానికి, మంచి వైద్యం అందించడానికి క్లినిక్ ఏర్పాటు చేయడం హర్షంచదగిన విషయమని అన్నారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎమ్ఐ జనరల్ సెక్రటరీ డా.యు. సురేష్, కిమిస్ట్, డ్రగిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి. వెంకటేశ్వర్లు, వైద్యులు పి. రమేష్, తులసీదాస్, జి. శ్రీనివాస్, క్లినిక్ యాజమాన్యం గిరవేన శ్రీనివాస్, మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్య, స్థానిక నాయకులు రాజమల్లు, రాములు, లింగయ్య, గెల్లు మల్లయ్య, మర్రి స్వామి, కొండాల్ రెడ్డి, సాహెబ్ హుస్సేన్, రాములు, ఆర్ఎంపీలు, పీఎంపీలు తదితరులు పాల్గొన్నారు.

## కోతి దాడికి వృద్ధుడికి తీవ్ర గాయాలు

**సూర్య, శంకరపట్నం**



మండల గ్రామాలలో ఎక్కడ చూసినా కోతులే కనిపిస్తున్నాయి. శంకరపట్నం మండలం పరిధిలోని నల్ల వెంకయ్య పల్లి గ్రామానికి చెందిన కాలేజ్ మల్లయ్య ( 65) వృద్ధుని పై శుక్రవారం కోతి దాడి చేసిన సంఘటన ఏర్పడింది. ఈ కోతులు అడవులను వదిలేసి.. ఊళ్లలో పడి తిరుగుతున్నాయి కోతులు. ఊళ్లో ఏది కనిపిస్తే దాన్ని తినేయడం.. ఇంట్లోకి దూరి ఎవరు కనిపిస్తే వాళ్లపైకి దాడి చేయడం. నారుమల్లను పొలాలను నాశనం చేయడం వంటి చేష్టలు చేస్తున్నాయి. ఈ కోతులను దాడిలా నుంచి కాపాడే విధంగా వెంటనే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను గ్రామాల రైతులు ప్రజలు కోరారు.

## గద్ద పాకలో పెట్రోల్ పంపును ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే

**సూర్య, శంకరపట్నం**



కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం ముఖ్య అతిథులుగా శంకరపట్నం మండల పరిధిలోని గద్దపాక గ్రామం విచ్చేసి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ పంప్ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కరీంనగర్ జిల్లా చైర్మన్ పూదూరి రవీందర్రావు, తాడికల్ ,మెట్పల్లి, సహకార సంఘం చైర్మన్లు, కేడీసీసీ బ్యాంక్ మేనేజర్, మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, పార్టీ మండల అధ్యక్షులు గోపగోని బసవయ్య గౌడ్, జిల్లా నాయకులు గట్టు తిరుపతి, మాజీ ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్ లను సందర్శించిన విద్యుత్ సీఎం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ డివిజన్ లోని పలు సబ్ స్టేషన్ లను శుక్రవారం విద్యుత్ శాఖ సీఎం డి. కర్నాటి వరుణ్ రెడ్డి సందర్శించి పరిశీలించారు. నూతన సబ్ స్టేషన్ల పనితీరును, కావలసిన పనులను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులు వేగంగా జరగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ వి. గంగాధర్, డి. విజేందర్ రెడ్డి, ఏడి ఈ. శ్రీనివాస్, ఏఈ లు మాటూరి వీరాచారి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

**సూర్య, వీణవంక**



హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు వీణవంక మండలంలోని మల్లారెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న 32 మంది విద్యార్థులకు స్టీల్ ప్లేట్లను ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్( రిటైర్డ్ టీచర్), పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాగంపేట చంద్రశేఖర్ చేతుల మీదుగా విద్యార్థులకు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఎల్లారెడ్డి, పల్లెర్ల కిరణ్, బొంగోని హరీష్, రిటైర్డ్ ఉపాధ్యాయులు నల్ల మహేందర్, పాఠశాల ఉపాధ్యాయులు అనిల్, సంపత్, కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.



## అల్ఫోర్స్ ట్రైనిటాట్స్లో ఘనంగా "పోషణోత్సవ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

విద్యార్థులకు బాల్యం దశ నుండే పౌష్టికరమైన ఆహారాన్ని అందించాలని, రోగనిరోధక శక్తిని విధిగా పెంచాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు .స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ ట్రైనిటాట్స్ పోషణోత్సవ్ పేరుతో నిర్వహింపబడిన ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌష్టికకరమైన ఆహారాన్ని తీసుకోవడం వలన చాలా ధృడంగా ఉండడమే కాకుండా వివిధ పనులను ఉషారుగా చేపడుతామని చెప్పారు. చాలామంది ఆహారాన్ని చక్కగా తీసుకోకపోవడం వలన వివిధ సమస్యలు తలెత్తుతాయని, కార్యకలాపాలు అసంపూర్తిగా ఉంటాయని చెప్పారు.విద్యార్యులకు రోజు చక్కటి ఆహారాన్ని అందజేయాలని తెలుపుతూ తద్వారా వారు ధృడంగా ఉంటారని అభిప్రాయపడ్డారు. ప్రత్యేకమైన దినోత్సవాన ఆహారం యొక్క ప్రాముఖ్యతను మరియు స్నేహం యొక్క విశిష్టతను తెలియజేసిన వారు అవుతామని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు సైతం పౌష్టికరమైన ఆహారానికే మొగ్గు చూపాలని సూచించారు.వేడుకలలో భాగంగా చిన్నారులు వివిధ కూరగాయలు, పండ్ల ఆకారంలో విచ్చేసి ఉత్సవాన్ని రెట్టింపు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆలోచింపచేశాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా వారాహి నవరాత్రి ఉత్సవాలు

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ మారుతి నగర్ లో వారాహి నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా శ్రీదేవి ఉపాసకులు యాస్వాడ రాకేష్ శర్మ ఆధ్వర్యంలో కుంకుమ పూజ జరిగింది గత నాలుగు సంవత్సరాల నుండి వరాహి ఉత్సవాలు నిర్వహి స్తున్నారు. ఈ కార్యక్రమంలో యాస్వాడ రాకేష్ శర్మ, మౌనిక , శ్రీనివాస్ రెడ్డి, స్వప్న ,శకుంతల, సతీష్ పాల్గొన్నారు.

## అన్నారం ఉన్నత పాఠశాలలో ఎఫ్ఏ నోటుబుక్కుల ప్రధానం

**సూర్య మానకొండూర్**



అన్నారం ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నలుమాసు సుదర్శనం అధ్యక్షతన జరిగిన సమావేశం నందు జ్యోతి నగర్ ఆర్యవైశ్య సొసైటీ ముఖ్య సలహాదారు యాదా కిషన్ వారి తల్లిదండ్రులైన యాద రాజేశం సుభద్ర జ్ఞాపకార్థం ఉన్నత పాఠశాలలో చదువుతున్న అందరి విద్యార్థిని విద్యార్థులకు ఫార్మేటివ్ అసెస్మెంట్ నోట్ బుక్ లను( సుమారు 15 వేల రూపాయల విలువ ) ప్రధానం చేశారు. గ్రామీణ పాఠశాల పిల్లలకు సహాయపడటం చాలా ఆనందంగా ఉందని సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పిల్లలు తీసుకోవడం కాదు మీరు భవిష్యత్తులో ఇలాగే ఇచ్చే స్థాయికి ఎదగాలని చిన్నప్పటినుండే ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ముందుకెళ్లాలని సూచించారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, జ్యోతి నగర్ ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రజినీకాంత్, జాయింట్ సెక్రెటరీ రవీందర్ పాల్గొన్నారు.

## వాహనదారులకు ట్రాఫిక్ అవేర్నెస్ పై అవగాహన

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండలంలో రూరల్ సీఐ కిషోర్ ఆధ్వర్యంలో వాహనదారులకు ట్రాఫిక్ అవేర్నెస్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులకు ట్రాఫిక్ రూల్స్ ను తెలియపరుస్తూ తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలను వివరించి తగు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**సూర్య, హుజురాబాద్**

ఈనెల 13వ తేదీ శనివారం రోజున హుజురాబాద్ సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మత్తుల దృష్ట్యా పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతున్నట్లు హుజురాబాద్ విద్యుత్ శాఖ టౌన్ ఏఈ ఏం. శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. శనివారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు హుజురాబాద్ పట్టణంతో పాటు బోర్నపల్లి, కొత్తపల్లి లలో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా మంజూరైన నిధులతో పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలి

## -జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

సూర్య -కోరుట్ల



అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా మంజూరైన నిధులతో పాఠశాలలోని పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. శుక్రవారం అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా కోరుట్ల ఉర్దూ మీడియం పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు, విద్యుత్, త్రాగునీరు, పెద్ద, చిన్న మరమ్మత్తుల పనులను పెండింగ్ లో ఉన్నట్లయితే త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాల ప్రహరీ గోడకు బదులు తాత్కాలిక ఫెన్ షింగ్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అదే విధంగా పాఠశాలలోని ప్రతీ విద్యార్థి పై ప్రత్యేక దృష్టి సారించాలని, సర్కారు బడుల్లో క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని, భావి తరాలకు అవసరమైన విద్యా బోధన చేయడం జరుగుతున్నదని తెలిపారు. డిజిటల్ క్లాస్ నేర్పిస్తున్నారా అని విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. 10 వ తరగతి విద్యార్థులకు వంద శాతం ఉత్తీర్ణత వచ్చే విధంగా ఉపాధ్యా యులు కృషి చేయాలని, వెనుక బడిన విద్యార్థు లపై ప్రత్యేక శ్రద్ధ వహించి వంద శాతం ప్రగతి సాధించే విధంగా విద్యా బోధనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఆనంద్ కుమార్, డి ఈ ఓ జగన్ మోహన్ రెడ్డి, మండల విద్యాధికారి గంగుల నరేశం , తహసిల్దార్ కిశన్, ఆర్ వి ఎం ఏ ఈ కుమార్ శశి కుమార్ పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

### ఎరువుల దుకాణంలో ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

కోరుట్ల పట్టణంలో అశోక ఆగ్రో ఏజెన్సీలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి వాణి ఎరువుల డీలర్ దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కలెక్టర్ రైతులకు తప్పని సరిగా వారు కొన్న ఎరువులకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన రసీదు ఇవ్వాలని తెలిపారు, ఎరువులకు సంబంధించిన లైసెన్స్ అందరికీ కనిపించే విధంగా ప్రదర్శించాలి అని చెప్పారు, షాప్ లో , గోదాములో తనిఖీ నిర్వహించి అక్కడ ఉన్న ఎరువుల నిల్వ స్టాక్ బోర్డు లో ఉండాలని తెలిపారు, ఎరువులకు సంబంధించిన ఓ ఫాం, స్టాక్ రిజిస్టరు, లైసెన్స్ అన్ని విధిగా పాటించాలి అని తెలిపారు. ఎరువులు విక్రయాలు పూర్తి ఆన్లైన్ విధానంలోనే ఈ - పాస్ మిషన్ ద్వారా మాత్రమే నిర్వహించాలని తెలిపారు, ఈ పాస్ లోని నిలువ గోదాములోని నిలువ ఎరువులతో సరిచూసి ఆన్లైన్ విధానం లోనే విక్రయాలు జరపాలని తెలిపారు. పైన తెలిపిన ఏ ఒక్కటి సరిగ్గా లేకపోయినా డీలర్ పైన కఠిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారికి తెలిపారు. ఈ తనిఖీలలో మండల వ్యవసాయ అధికారి నాగమణి ఎంపీడీవో రామకృష్ణ తోపాటు అధికారులు పాల్గొన్నారు.



# కళాకారులను ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉంటాం

## -మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

సూర్య జగిత్యాల



తెలంగాణలో కలలు కళాకారులను ప్రోత్సహించేందుకు ఎప్పుడు ముందుం టామని జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం మేదిని కళాక్షేత్రం జగిత్యాల వారి ఆధ్వర్యంలో తెలంగాణ బోనాల పండుగలో పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి సమాజంలో సంగీత నాటక రంగాలకు అంతరించిపోతున్నాయని ఇలాంటి నృత్య కళాక్షేత్రాలను తల్లిదండ్రులు తమ పిలలను ప్రోత్సహించి పంపించాలని అన్నారు. యువత పెడదారి పట్టకుండా కలల పట్ల మక్కువ ఉండేలాగా చూడాలని తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే పిల్లలు ఉన్నత శిఖరాలు అవరోధిస్తారని తల్లిదండ్రుల ప్రోత్సాహంతో మాత్రమే పిల్లలు ఉన్నతవంతులుగా తీర్చిదిద్దగలుగుతారని అన్నారు. తలిదండ్రుల ప్రోత్సాహం గురువుల సహకారంతో పిల్లలు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ప్రతి ఒక్క నృత్య కళాకారునిలకు ప్రత్యేక అభినందనలు అన్నారు. ఈ కార్యక్రమంలో మేదిని కళాక్షేత్రం నాత్యాచార్యులు బొమ్మిడి నరేష్ కుమార్ నాట్య విజ్ఞాన్ నాట్యగురువులు మేదిని భుజంగ రావు, డాన్స్ మాస్టర్ రాజేష్, సతీష్ మల్యాల నృత్య విద్యార్థినుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన్ల ఎమ్మెల్యే

సూర్య కోరుట్ల రూరల్



కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామంలో కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడిలో నెలకొన్న సమస్యలు, విద్యార్థుల యొక్క విద్య , వారి మౌలి క సదుపాయాలపై పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలతను అడిగి తెలుసుకోన్నారు . అనంతరం పాఠశాల పరిసరాలను పర్యవేక్షించారు. పాఠశాలకు సంబంధించిన ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే వెంటనే సంబంధిత అధికారులతో చర్చించి పనులు జరిగేలా చూస్తానని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మండల నాయకులు దారిశెట్టి రాజేష్ స్థానిక తాజా మాజీ సర్పంచ్ వన తడుపుల అంజయ్య, రాకేష్, జగన్ రావు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# ఓడిపోవడం అంటే ఆగిపోవడం కాదు!పుస్తక ఆవిష్కరణ

సూర్య మెట్పల్లి:-



ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, మెట్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు పుప్పాల నవీన్ కుమార్ రచించిన ఓడిపోవడం అంటే ఆగిపోవడం కాదు.. పుస్తకాన్ని బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమిషనర్ శృతి ఓజా హైదరాబాద్ లోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు . ప్రస్తుత పోటి ప్రపంచంలో విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడిని ఎలా ఎదురుకోవాలి, అపజయాలను ఏ విధంగా ఎదుర్కోవాలో ఈ పుస్తకం చదివి ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలని ఇంటర్ ఎడ్యుకేషన్ కమిషనర్ శృతి ఓజా సూచించారు. ఈ కార్యక్రమంలో బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ జయప్రద భాయి, ప్రిన్సిపల్ ఆర్. వెంకటేశ్వర్ రావు, అధ్యాపకులు గణేష్, కళాకారుడు టేకుల గోపి పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు ఆత్మీయ సన్మానం

సూర్య, రాయికల్



రాయికల్ మండలం మైతాపూర్ ఉన్నత పాఠశాల, అలాగే ఆలూరు ప్రాథమిక పాఠశాల లో పనిచేసే బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఆలూరు గ్రామంలో 13 సంవత్సరాలు సుదీర్ఘంగా పనిచేసి ఆంగ్ల మాధ్యమం ప్రవేశంలో ముఖ్య పాత్ర పోషించి, ఆలూరి విద్యార్థిని విద్యార్థులకు ఎన్నో సేవలు అందించిన కిషోర్ ఉపాధ్యాయున్ని గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. మైతపూర్ ఉన్నత పాఠశాలలో పనిచేసి బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులు కూరగాయల సురేష్,ఆకు రమేష్,రవి నాయక్,సుగుణ కళ,విజయ, అంకారావు లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,మాజీ సర్పంచ్,ఎంపీటీసీలు భాస్కరరావు,సురేందర్ రెడ్డి,మెక్కొండ రామిరెడ్డి,అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షులు శ్యామల,ప్రధానోపాధ్యాయులు ముక్కల మోహన్ రెడ్డి,వేముల మధు,అంతడుపుల గంగారాజం, గిరిధర్, కార్తీక్, నర్సయ్య, గంగారాజం, ప్రసన్న లక్ష్మి, ఉదయభాస్కర్,సతీష్,సాయి కృష్ణ, తల్లిదండ్రులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# భార్యను చంపిన భర్తకు జీవిత ఖైదు

సూర్య జగిత్యాల

జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం ఐతూపల్లికి చెందిన గంగవ్వను కత్తితో పొడిచి చంపిన ఆమె భర్త రమేష్ కు జీవిత ఖైదు, రూ 6500 జరిమానా విధిస్తూ జగిత్యాల జిల్లా జడ్జి సుగాలి నారాయణ శుక్రవారం తీర్పు చెప్పారు. గంగవ్వ తన భర్త రమేష్ కు మధ్య తరచూ గొడవలు జరిగేవి కాగా 2019 వ సంవత్సరం లొ కన్న కొడుకు జలంధర్ ను హత్య చేసిన సంఘటన లో రమేష్ జైలుకు వెళ్లి బెయిలు పై బయటకు వచ్చాడు. జైలు నుండి బయటకు వచ్చిన తర్వాత రమేష్ తండ్రి రాజమల్లు, రమేష్ తమ వ్యవసాయ భూమిని సాగు చేయవద్దని ఒకవేళ సాగు చేసినట్లయితే గంగవ్వ ను వాళ్ళ కూతురు ను చంపుతామని బెదిరించసాగారు. 2022 డిసెంబర్ 18 రోజున గంగవ్వ తన కూతురి తో దోమలకుంట గ్రామ శివారులో ఉన్న వ్యవసాయ భూమి లో వ్యవసాయ పనులు చేస్తుండగా నిందితుడు రమేష్ అక్కడికి వచ్చి గంగవ్వను కత్తితో పొడిచి చంపాడు. మృతురాలి కూతురు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. సాక్ష్యాదారాలు పరిశీలించి నేరం రుజువు కావడంతో జీవిత ఖైదు విధిస్తూ తీర్పు చెప్పారు. ఈ కేస్ లో అడిషనల్ పీపీ గా మల్లేశం, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ గా ఇన్స్పెక్టర్ రమణమూర్తి,సిఎంఎస్ ఎస్ఐ రాజునాయక్, కానిస్టేబుల్ కిరణ్ కుమార్, కోర్టు కానిస్టేబుల్ సాగర్ నిందితునికి శిక్ష పడడం లో కోర్టుకు సాక్షాధారాలు అందించడంలో ప్రముఖ పాత్ర వహించారు. వీరిని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

# కొండాపూర్ లో డ్రై డే, ఫ్రై డే కార్యక్రమాలు

సూర్య మేడిపల్లి



మండలంలోని కొండాపూర్ గ్రామంలో శుక్రవారం రోజు డ్రై డే, ఫ్రై డే కార్యక్రమాలు చేపట్టారు ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి వాడలోని చెత్తను గ్రామ పంచాయతీ వాహనం ద్వారా తరలించారు. ఇండ్లలోని కుండీలలో,టైర్ లలో పేరుకుపోయిన నీటి నిల్వలను తొలగించారు. ప్రతివాడలో డ్రైనేజీలలో బ్లీచింగ్ పౌడర్ చల్లి అంటువ్యాధుల నివారణ చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎం పి ఓ శ్రీనివాస్,గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎస్ డీ ఇసాక్, ఏ ఎన్ ఎం ఊర్మిళ,హెల్త్ సూపర్వైజర్ భారత లక్ష్మి,అంగన్వాడి రేణుక,ఆశ వర్కర్లు భాగ్య,వాణి,వసంత, కారోబార్ రాజేంద్ర ప్రసాద్,గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# బేటి బచావో బేటి పడావో పై అవగాహన

సూర్య, కోరుట్ల టౌన్

మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో మహిళా సాధికారత కేంద్ర బృందం పట్టణంలోని రాంనగర్ ప్రాంతంలోనీ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం మహిళా సాధికారత గురించి, భేటీ బచావో బేటి పడావో పథకం గురించి, గర్భిణీలకు అవసరమైన పోషకాహారం గురించి ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన చేసారు. అలాగే ఆడపిల్ల చదువు యొక్క ప్రాముఖ్యత గురించి, బాల్య వివాహాల నిషేధ చట్టం మరియు మహిళ రక్షణ చట్టాల గురించి వివరించడం జరిగింది, హెల్ప్ లైన్ నెంబర్స్ గురించి కూడా వివరించడం జరిగింది,100, 112,181,14567, 1098సఖి సేవలు, అంగన్వాడి సేవలు, చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్స్ ,సీనియర్ సిటిజన్స్ రక్షణ చట్టం గురించి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సాయి ఈశ్వరి, అంగన్వాడి టీచర్,మహిళా సాధికారత కేంద్ర బృందం హేమశ్రీ ,స్వప్న, గర్భిణీలు బాలింతలు పిల్లలు పాల్గొనడం జరిగింది.

# అడిషనల్ ఎస్పీ ఆకస్మిక తనిఖీ

సూర్య మల్లాపూర్



జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశానుసారం మల్లాపూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను అడిషనల్ ఎస్పీ భీమ్ రావు శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ సందర్భంగా స్టేషన్ ఆవరణాన్ని, పోలీస్ క్వటర్స్ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశుభ్రంగా వుంచుకోవాలని వసతుల కల్పన పట్ల పలు సూచనలు చేసారు. ఇక్కడ హెడ్ కానిస్టేబుల్ కలీం, కానిస్టేబుల్ రాజేష్, రత్నసాగర్ లు వున్నారు.

# వెదసాగు ఆదాయం బహుబాగు

## -కూలీల కొరతను అధిగమిస్తున్న రైతులు -తక్కువ సమయంలోనే పంట చేతికి

**సూర్య జూలపల్లి**



ప్రస్తుతం కూలీల కొరత రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నది. రోజు రోజుకూ పెటుబడులు పెరిగి చిన్న, సన్నకారు రైతులు నష్టపోతున్నారు. వీటిని అధిగమించేందుకు కొందరు రైతులు భిన్నంగా ఆలోచించి వరిసాగులో వెదజల్లే పద్ధతి వైపు మొగ్గుచూపుతున్నారు.కూలీల కొరత అధిగమించడంతో పాటు పెట్టుబడి ఖర్చును కూడా తగ్గించుకుంటున్నారు.ఈ పద్ధతిపై వ్యవసాయ అధికారులు గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నారు. ఈ వానాకాలంలో మండలంలో గత యాసంగిలో రైతులు 285 ఎకరాల్లో, డ్రమ్ సీడర్, వెదజల్లే పద్ధతిలో వరి సాగు చేశారు. ఈ వానాకాలంలో ఇప్పటి వరకు 50 ఎకరాల్లో సాగుచేశారు. ఇంకా 200 ఎకరాల పైగా సాగయ్యే అవకాశం ఉందని మండల వ్యవసాయ అధికారిణి ప్రత్యూష తెలిపారు.నాటేసే పద్ధతి కంటే ఈ పద్ధతిలో వరి పంట 10 రోజుల ముందే చేతికొస్తుందని వెదజల్లే పద్ధతిలో పంట దిగుబడి పెరుగుతుందని,నాట్లు వేసేందుకు అయ్యే ఖర్చు ఎకరానికి రూ.5వేల నుంచి రూ.6వేల వరకు ఆదా అవుతుందని రైతులు చెబుతున్నారు.

### వెదజల్లే పద్ధతిలో వరి సాగు

వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా భూమిలో దుక్కి అనంతరం వరి విత్తనాలను నేరుగా వెదజల్లుకోవచ్చు. ఎకరానికి 12 నుంచి 15 కిలోల వరి విత్తనాలు అవసరం అవుతాయి. విత్తనాలను నీటిలో 24 గంటలు నానబెట్టిన తర్వాత నీటిలో నుంచి తీసి 24 గంటలు మండే(నీరంతా పోయేలా ఓ వస్త్రం) లో కట్టాలి. అనంతరం సిద్ధం చేసిన పొలంలో వెదజల్లుకోవాలి. దమ్ము చేసిన పొలం సమానంగా ఉండే విధంగా, మడులలో నీరు పల్చగా నిల్వ లేకుండా ఉండే విధంగా చూసుకోవాలి. కలుపు సమస్యను అధిగమించడానికి విత్తనాలు వెదజల్లిన 3, 4 రోజుల తర్వాత కలుపు మందు ఇసుకలో కలిపి పొలంలో జల్లుకోవాలి.

### ఒక హెక్టారు సాగు చేశా


**కూసుకుంట్ల వెంకట్ రెడ్డి, జూలపల్లి రైతు**



గత యాసంగిలో ఎకరం పొలంలో వెదజల్లే పద్ధతిలో వరిసాగు చేశా. నారుమడి పద్ధతి కంటే ఎకరానికి 2 బస్తాల ధాన్యం ఎక్కువగా పండింది. ఈ వానాకాలంలో ఒక హెక్టారు సాగుచేశా కూలీలకు అయ్యే ఖర్చు రూ.13వేలు మిగిలాయి.

### అవగాహన కల్పిస్తున్నాం

**ప్రత్యూష ఏవో**



వెదజల్లే పద్ధతిలో వరిసాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. ఈ పద్ధతిలో మండలంలో ఇప్పటివరకు 50 ఎకరాల్లో సాగు చేశారు. ఇంకా రైతులు ముందుకు వస్తున్నారు. పెట్టుబడి ఖర్చు తగ్గడంతోపాటు తక్కువ కాలంలో పంట చేతికి వస్తుంది. సమయంతో పాటు కూలీల ఖర్చు తగ్గుతుంది.

# సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు చేపట్టాలి

## -పెద్దపల్లి పంచాయతీ అధికారి ఆశాలత

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి జిల్లాలో అన్ని గ్రామ పంచాయతీలలో సీజనల్ వ్యాధులు రాకుండా నివారణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించామని పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత అన్నారు. శుక్రవారం రామగిరి మండలం రాజాపూర్,సుందిళ్ళ, నాగేపల్లి గ్రామంలో డ్రైడే-ఫ్రైడే సందర్భంగా ఆమె ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి జ్వరాలు రాకుండా చూడాలని ఆమె సూచించారు. మురికి కాలువలను శుభ్రపరచాలని, బ్లీచింగ్ పౌడర్ చల్లాలని ఆమె కోరారు. తాగునీటికీ క్లోరినేషన్ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఇంటి చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ఇంటి యజమానులదే అని అన్నారు. దీనిపై పంచాయతీ సెక్రటరీలు వారందరికీ అవగాహన కల్పించాలన్నారు.ఇంటి చుట్టూ ఉన్న ప్లాస్టిక్ డబ్బాలు, కొబ్బరి బోండాలు, పాత టైర్లు వంటివి ఉంటే వాటిలో వర్షపు నీరు చేరి, దోమలకు నిలయంగా మారుతుందన్నారు.ఇంటి పరిశుభ్రత పై ఇంటి యజమానికి అవగాహన పెంచుకోవాలని ఆమె కోరారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న వన మహోత్సవంలో భాగంగా భారీగా మొక్కలు నాటుతామని అన్నారు. గ్రామంలో పిచ్చి మొక్కలు తొలగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బీ. శైలజ రాణి,ఎంపీఓ మోతే సమ్మిరెడ్డి, సెక్రటరీలు పురెల్లి ఆకాష్,గొర్రె.సంతోష్, వనిత పాల్గొన్నారు.

# కునారంలో వైద్య శిబిరం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం కూనారంలో కునారం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరంలో 55 మందికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. మరో 13 మందికి రక్త పూతల నమోదు సేకరించి ల్యాబ్‌కు పంపించారు. వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై, పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమములో ఎంపీడీవో రామ్మోహన చారి,ఎంపీఓ పు సుదాటి గోవర్ధన్, కార్యదర్శి శైలజ,డాక్టర్ సిహెచ్ భావన, హెచ్ ఈ ఓ ఆరెల్లి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత తోనే ఆరోగ్యం

## -ఎంపీడీవో రామ్మోహన్ చారి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



పరిసరాల పరిశుభ్రత తోనే ఆరోగ్యంగా ఉంటామని కాల్వ శ్రీరాంపూర్ ఎంపీడీవో రామ్మోహన్ చారి అన్నారు. శుక్రవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామంలో పరిసరాలు పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో వీధుల గుండా తిరిగి తమ చుట్టూ ఉన్న పరిసరాలను ప్రజలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా రోగాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటామని సూచించారు. మురికి కాల్వలను పరిశీలించి ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ మురికి కాలువల్లో దోమల మందు పిచికారి చేయాలని, నీటి నిల్వల్లో వేపనూనె కలపాలని, నీటి నిల్వలు ఉండకుండా చూడాలని, తాగునీటి ట్యాంకులను తరచుగా క్లోరినేషన్ చేయాలని స్థానిక అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సుదాటి కరుణాకర్, మెడికల్ ఆఫీసర్ మహేందర్, పంచాయతీ కార్యదర్శి మామిడి రమేష్, కారో బార్ విట్టం సంపత్, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్, ఏఎన్ఎంలు,ఆశావర్కర్లు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పలువురు ఎస్సైల బదిలీ

**సూర్య-గోదావరిఖని**

రామగుండం కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న పలువురు ఎస్సైలను బదిలీ చేస్తూ శుక్రవారం ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. రామగుండం ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న కె.సతీష్ ను ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ కు, ఇక్కడ ఎస్సైగా ఉన్న టి.ఉదయ్ కిరణ్ ను వీఆర్ కు, గోదావరిఖని వన్ టౌన్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న బి.సమ్మయ్య ను రామగుండంకు, వీఆర్ లో ఉన్న ఎల్.భూమేష్ గోదావరిఖని వన్ టౌన్ కు, ఇక్కడ ఉన్న బి.సౌజన్యను బెల్లంపల్లి వన్ టౌన్ ఎస్సై-2గా బదిలీ అయ్యారు. అదేవిధంగా బెల్లంపల్లి వన్ టౌన్ ఎస్సై-2గా ఉన్న ఎం.ప్రశాంత్ ను గోదావరిఖని వన్ టౌన్ కు, కొమురంభీం ఆసిఫాబాద్ లో ఉన్న కె.నరేష్ ను వీఆర్ కు, తాండూర్ ఎస్సై-2 గా ఉన్న ప్రభాష్ చంద్ర మిస్త్రి ని కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వీఆర్ కు ఉన్నతాధికారులు బదిలీ చేశారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలం లో విద్యుత్ మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ట్రాన్స్ కో ఏఈ రాజేంద్ర కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. మండలం లోని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# ఘనంగా టిఎస్ టిఎస్ మాజీ చైర్మన్ జన్మదిన వేడుకలు

**సూర్య-పెద్దపల్లి టౌన్**



జిల్లా కేంద్రంలోని స్థానిక జండా చౌరస్తా వద్ద బి.ఆర్.ఎస్ పార్టీ యువ నాయకులు ఉప్పు శివకుమార్ , బోయిని మనోజ్ ఆధ్వర్యంలో టీఎస్ టిఎస్ మాజీ చైర్మన్ డా.చిరుమిల్ల రాకేష్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్ మాట్లాడుతూ రాకేష్ మీరు మరెన్నో పుట్టినరోజు రోజులు జరుపుకోవాలని నిండు నూరేళ్లుఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని, జీవితంలో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని మనసారా కోరారు. ఈ సందర్భంగా బర్డే కేక్ కట్ చేసి, జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్ , మున్సిపల్ వైస్ చైర్మన్ మోబిన్ , ఉనుకొండ ప్రకాష్, బి.ఆర్.ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు కర్రె దేవేందర్ రెడ్డి ,కౌన్సిలర్స్ లైశెట్టి బిక్షపతి , పెద్ది వెంకటేష్,పస్తం హనుమంతు , పెంచల శ్రీధర్, ఉనుకొండ సునీల్, పుదారి శేఖర్, రాకేష్ అన్న గారి స్నేహితులు పుట్ట గట్టయ్య యాదవ్ ,కొమరయ్య, ఓం ప్రకాష్ ,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వైద శ్రీనివాస్, వేణుగోపాల్ రావు, పల్లె మధు, చిల్లారపు సంతోష్, సంతోష్ గౌడ్,కంది సంపత్ ,సాయి లక్ష్మణ్, జైదేవ్ లడ్డు, పెంచాల శ్రీకాంత్, జక్కుల శ్రీకాంత్, సుమన్,ప్రశాంత్, పాల్గొన్నారు.

# పుట్ట మధు ఆరోపణలు అర్థరహితం

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పై హైదరాబాద్ లో బిఆర్ఎస్ నాయకులు పుట్ట మధు చేసిన వ్యాఖ్యలు అన్ని అర్థరహితం అని రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. సెంటినరీ కాలనీ లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. పుట్ట మధు ఏదైనా విషయం మాట్లాడేటప్పుడు ఆచితూచి మాట్లాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు తోట చంద్రయ్య, మంథని యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బర్ల శ్రీను, తాజా మాజీ ఎంపీపీ ఆరేల్లి దేవక్క - కొమురయ్య గౌడ్, రామగిరి మండల ప్రచార కమిటీ చైర్మన్ ముస్త్యాల శ్రీనివాస్,ఎస్సీ సెల్ మండల అద్యక్షులు కండే పోషం, ఉమ్మడి కమాన్పూర్ మండలం మాజీ ఎంపీపీ నీరజ తులసీరామ్, సెంటినరీ కాలనీ టౌన్ అధ్యక్షుడు కాటం సత్యం, రామగిరి మండల సోషల్ మీడియా సిద్ధం మురళీ, యూత్ కాంగ్రెస్ నాయకులు మట్ట రాజ్ కుమార్, బొగే ప్రకాష్, కుంట చక్రవర్తి, గొట్టేముక్కుల మల్లేష్ గౌడ్, శ్రీనివాస చారి, తదితరులు పాల్గొన్నారు

# మహిళకు న్యాయం చేయాలని రిలే నిరాహార దీక్ష


**సూర్య-పెద్దపల్లి టౌన్**



అంబేద్కర్ విగ్రహం వద్ద మహనీయుల ఆశా సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొంకురి కైలాసం మద్దికుంట గ్రామానికి చెందిన మహిళకు న్యాయం చేయాలని రిలే నిరాహార దీక్ష చేపట్టారు. దాసరి ఉష ఎన్నికల్లో వాహనంలో ప్రమాదం కారణమైన మహిళ అంజమ్మ న్యాయం చేయాలని 30 లక్షలు ఇచ్చి ఆదుకోవాలని లేనియెడల దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టి దాసరి ఉషా పై ఏసీపికి, డీసీపికి ,సిపికి ఫిర్యాదు చేస్తున్నట్లు ఆయన హెచ్చరించారు.

# అమెరికాలో జరిగే చాక్ ఆర్ట్ ఫెస్టివల్ లో త్రీడీ ఆర్టిస్ట్ కృష్ణకి అవకాశం

**సూర్య, సెంటినరీ కాలనీ**



అమెరికాలో ప్రతి సంవత్సరం మెట్రో నెట్ సంస్థ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే చాక్ ఆర్ట్ ఫెస్టివల్ లో భారతదేశం నుంచి ప్రముఖ అంతర్జాతీయ త్రీడీ ఆర్టిస్ట్, జేఎన్టీయూ ఒప్పంద సహాయక ఆచార్యుడు కృష్ణ కి అవకాశం వచ్చింది. అమెరికాలోని ఒమాహా నగరంలో ఆగస్టు 17, 18 తేదీల్లో జరగబోయే ఈ ఆర్ట్ ఫెస్టివల్ కి కృష్ణ పంపించిన త్రీడీ ఆర్ట్ నమూనా ఈసారి జరిగే ఫెస్టివల్ లో ప్రదర్శించడానికి బాగుంటుందని నిర్వాహకులు కృష్ణకి తెలిపారు. గత సంవత్సరం అమెరికాలో జరిగిన మినియాపలిస్ స్ట్రీట్ ఆర్ట్ ఫెస్టివల్ లో దేశం తరపున పాల్గొనడం జరిగింది. భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తూ, త్రీడీ ఆర్ట్ చేయడం తనకు అత్యంత గర్వించదగ్గ విషయమని కృష్ణ తెలిపారు.మనదేశంలో కూడా త్రీడీ ఆర్ట్ పై ఆసక్తి ఉన్న స్కూల్స్, కాలేజీలలో కృష్ణ త్రీడీ ఆర్ట్ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుంది.



## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### - ముందు చూపుతో హరితహారం కార్యక్రమం చేపట్టిన కేసీఆర్

### - ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**సూర్య, వీణవంక**

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. శుక్రవారం వీణవంక, చల్లూరు గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మక చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమం చేపట్టగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ హరితహార కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనసాగించడం చాలా సంతోషకరమైనదని అన్నారు. గత ప్రభుత్వంలో మాజీ సీఎం కేసీఆర్ ముందు చూపుతో హరితహారం కార్యక్రమం చేపట్టడం ద్వారా ఎంతో మేలు జరిగిందని, గత ప్రభుత్వం హరితహారం కోసం చాలా నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. మొక్కలను పెంచడం ద్వారా పల్లెల్లో పచ్చదనంతో ఎంతో ఉల్లాసంగా ఉంటుందని, చెట్లు నాటడంతో మనిషి జీవనానికి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. చెట్ల ద్వారా వచ్చే గాలి స్వచ్ఛమైనదని, ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావని అన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని అన్నారు. చల్లూరు గ్రామంలో హరితవనం ద్వారా 21 వేల మొక్కలను మామిడి, జామ తో పాటు అనేక చెట్లను నాటడం జరిగిందని, హరితహారం కార్యక్రమంలో గతంలో భాగంగా మోడల్ పార్క్ లాంటి ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేయడంతో పాటు అవార్డు తీసుకున్న చల్లూరు, ఇందులో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరిని అభినందించారు. వన మహోత్సవంలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ వాల బాలకిషన్ రావు, మాజీ సర్పంచ్ జ్యోతి రమేష్, జక్కు నారాయణ గౌడ్, మల్లయ్య, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఎంపీడీవో, ఎంపీవో, వివిధ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### జగత్‌కే నాధుడు జగన్నాథుడు

# ఆ దేవుడే భక్తుల వద్దకు రావడం అంటే మహత్తర శక్తి ఉన్నట్టే..

### - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

సకల జగత్తుకే నాధుడు జగన్నాథ స్వామి అని, ఆ స్వామికి మనమందరం కుటుంబ సభ్యులమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శుక్రవారం కరీంనగర్ లోని కళాభారతి ఎదుట ఏర్పాటు చేసిన బలబద్ర సుభద్ర సమేత జగన్నాథుడి సైకత శిల్పం వద్ద జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగన్నాథుడి వద్దకు మనం వెళ్లలేకపోయినా, ఆ స్వామి భక్తుల వద్దకు రావడం జిల్లా అదృష్టమని పేర్కొన్నారు. జూలై 15వ తేదీ న సోమవారం కరీంనగర్లో నిర్వహించనున్న జగన్నాథ రథయాత్రకు ప్రజలంతా పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కరీంనగర్ కు జగన్నాథుడు రావడం అంటే గొప్ప మహా శక్తి దాగి ఉందని పేర్కొన్నాడు. జగన్నాథుని బోధనలను అనుసరిస్తూ ప్రజలంతా సన్మార్గంలో పయనించాలని సూచించారు. ఒరిస్సా లో ఉన్న పూరి జగన్నాథ్ కు గొప్ప చరిత్ర ఉందని తెలిపారు. ఒక ఆదివాసీ అడవిలో పూరి



జగన్నాథ్ కు నిత్యం పూజలు అందించే వారిని పేర్కొన్నారు. ఒక రోజు అతనికి కల వచ్చిందని, దీంతో జగన్నాథునిఅడివి నుంచి తీసుకొచ్చి పూరీలో ప్రతిష్టించారని తెలిపారు. దేవుడు అందరికీ సమానమని ఆ స్వామి నిరూపించారని చెప్పారు. సాలె బేగం అనే ముస్లిం భక్తుడు ఉండేవారని, అతడికి జగన్నాథ స్వామి అంటే ఎంతో ఇష్టమని పేర్కొన్నారు. సాలె బేగం ఆ స్వామి దర్శనం చేసుకునేందుకు ఎంత ప్రయత్నించినా అది సాధ్యం కాలేదని తెలిపారు. ఒకసారి స్వామివారి రథోత్సవం సందర్భంగా రథం ముందుకు వెళ్లలేక వెనక్కు వెళ్లిపోయిందని పేర్కొన్నారు. దీంతో సాలె భేగం స్వామి వారి దర్శనం చేసుకున్నాక రథం ముందు కదిలిందని తెలిపారు. జగన్నాథుడిపై అంత గొప్ప భక్తుడిగా మారిన ముస్లిం కులానికి చెందిన సాలే బేగం భక్తి భావం ఎందరికో ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. అలాంటి భక్తి భావం ఉన్న వ్యక్తిని ఇంత వరకు మనం చూడలేదని తెలిపారు. అన్నీ ఉన్న దేవుడు జగన్నాథుడేనని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. రథయాత్ర నిర్వాహకులు నరహరి ప్రభుజీ మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన కరీంనగర్లో జరగనున్న జగన్నాథుడి రథోత్సవంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనాలని కోరారు. స్వామివారిని దర్శించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సర్దార్ రవీందర్ సింగ్, రథయాత్ర కమిటీ సభ్యులు డాక్టర్ ఎల్ రాజా భాస్కర్ రెడ్డి, చైర్మన్ కన్న కృష్ణ, కో చైర్మన్లు తుమ్మల రమేష్ రెడ్డి, కోమల్ల రాజేందర్ రెడ్డి, కెప్టెన్ బుర్ర మధుసూదన్ రెడ్డి, కొమురవెల్లి వెంకటేశం, స్వామివారి సైకత శిల్పి రూపకర్త శంకర్, ప్రజ్ఞాభారతి బాధ్యులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సాయి లైఫ్ లైన్ హాస్పిటల్ డా.ప్రదీప్ కుమార్ జన్మదిన వేడుకలు








**సూర్య కరీంనగర్ టౌన్**

కరీంనగర్ లో గల ప్రముఖ హాస్పిటల్ శ్రీ సాయి లైఫ్ లైన్ హాస్పిటల్ డాక్టర్ ప్రదీప్ కుమార్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. అందులో భాగంగా కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అనాధాశ్రమాలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా. ఈశ్వర్, డా. నయని, డా. శ్రేయ సిన్హా,చిట్టుమల్ల కొండయ్య,ప్రశాంత్, డా. శ్రీకాంత్,వసిం, జియా, ఇస్తాక్, ముజీబ్,హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



## వీనాధరి పాఠశాలలో గోరింటాకు కార్యక్రమం

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి మండల కేంద్రంలోని వీణాధరి పాఠశాలలో ఆషాడ మాసం సందర్భంగా శుక్రవారం రోజున పాఠశాలలోని విద్యార్థినులకు గోరింటాకు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ మన భారతదేశ సంప్రదాయం ప్రకారం ఆషాడ మాసంలో గోరింటాకును చేతులకు, కాళ్లకు పెట్టుకోవడం వల్ల జూన్, జూలై మాసంలో వచ్చే మార్పులకు,క్రిమి కీటకాల నుండి రక్షణ పొందడానికి గోరింటాకు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

### - మండల ప్రత్యేక అధికారి, సీపివో డి. కొమురయ్య

**సూర్య, వీణవంక**

పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందించడంతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని మండల ప్రత్యేకాధికారి, జిల్లా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ డి. కొమురయ్య అన్నారు. వీణవంక మండలంలోని చల్లూరు గ్రామంలో పీ.హెచ్.సి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు అవగాహన కార్యక్రమం స్థానిక అంగన్ వాడి కేంద్రంలో శుక్రవారం సభ ఏర్పాటు చేయగా మండల ప్రత్యేకాధికారి, సీపీఓ డి. కొమురయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా అంగన్ వాడి కేంద్రంలోని చిన్నారుల ఎత్తు, బరువులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ప్రభుత్వం అంగన్ వాడి సెంటర్ ద్వారా చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు అందజేస్తున్న పౌష్టిక ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పీ.హెచ్.సి లో ఇచ్చే మెడిసిన్ తో పాటు, పౌష్టికాహారాన్ని తీసుకోవడం వలన ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీధర్, ఎంపీఓ ప్రభాకర్, డా. కీర్తన, అంగన్ వాడి సూపర్ వైజర్ శశికిరణ్మయి, పంచాయితీ కార్యదర్శి సంజీవ్, అంగన్ వాడి టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, స్థానిక నాయకులు పొదిల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## బకాయిలను విడుదల చేయాలి

### - ఏఐఎస్ఎఫ్

**సూర్య, హుజురాబాద్:(1)**

రాష్ట్రంలో విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము యాదవ్ కోరారు. విద్యార్థులకు ప్రభుత్వం బకాయి పడిన దాదాపు 7 కోట్ల పైగా నిధులను ప్రభుత్వం మంజూరు చేయాలని, అదే విధంగా ఫీజు బకాయిలు సరిగా విడుదల చేయకపోవడంతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థులను ఫీజులు కట్టాలని వేధిస్తున్న పరిస్థితి కనిపిస్తోందని, ఇప్పటికైనా ప్రభుత్వం ఉన్నత విద్య పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి విద్యార్థులను ఆదుకోవాలని ప్రకటనలో కోరారు.

## ఫోటో ఎక్స్ పో వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య శంకరపట్నం**

తెలంగాణ ఫోటో,వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 26,27,28 జులై 2024 న హైదరాబాద్ లో జరిగే ఫోటో ఎక్స్ పో కి జిల్లా అధ్యక్షులు సిరి రవి మండల అధ్యక్షులు చౌడమల్ల సంపత్ సమక్షంలో తహసిల్దార్ అనుపమ మేడం చేతుల మీద పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. కేశవ స్టూడియో రాములు,గాజుల స్వామి,నర్సింగోజు చారి,యం. డి.అజీమ్, వాసు,వంగ శ్రీనివాస్,బొజ్జ వెంకటేష్, యస్.డి. గోరేమియా, మాతంగి పవన్ తదితరలు పాల్గొన్నారు.



## మొక్కలను నాటి సంరక్షించాలి...

### - ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**సూర్య, హుజురాబాద్ రూరల్**



పర్యావరణాన్ని కాపాడడం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, అంతే కాకుండా వాటిని సంరక్షించాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శుక్రవారం హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామంలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ చెట్లు ఉంటేనే ప్రకృతి బాగుంటుందని భావించిన మాజీ సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని, కొత్త ప్రభుత్వం కూడా దానిని కొనసాగించడం సంతోషకరమని అన్నారు. మొక్కలు నాటాలని, వాటిని కాపాడడం కూడా బాధ్యతగా భావించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు, అటవీ శాఖ అధికారి, ఎంపీ డీవో సునీత, మాజీ సర్పంచ్ ప్రతాపరెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, డాక్టర్ ఐలయ్య, పలువురు ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల పట్ల తక్షణమే స్పందించాలి

## -జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ -వేములవాడ పట్టణ ఠాణా ఆకస్మిక తనిఖీ

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ ను శుక్రవారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తనిఖీ చేసి పోలీసు స్టేషన్ పరిసరాలు,రికార్డుల నిర్వహణ,విధులలో భాగంగా మెయింటేన్ చేసే రిసెప్షన్, జీడీ ఎంట్రీ తదితర రికార్డును ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు సైబర్ మోసలపై, మాధకద్రవ్యాల పట్ల జరిగే అనర్ధాలపై అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో రోజూ ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నడుస్తున్నాయని అడిగి తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24/7 గస్తీ నిర్వహించాలన్నారు. స్టేషన్ పరిధిలో సైబర్ మోసాల గురించి,గంజాయి వలన కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించాలని సూచించారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ పట్టణ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు,సిబ్బంది కృషి చేయాలని,అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి శాంతిభద్రతలు అదుపులో ఉంచాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల కొరకు స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ వాహనాల తనిఖీ చేపట్టాలన్నారు. స్టేషన్ పరిధిలోని ప్రజలకి మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ డ్రైవింగ్, రాంగ్ రూట్, ర్యాష్ డ్రైవింగ్ ,మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే అనర్ధల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఎస్పీ వెంట వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, సి.ఐ వీరప్రసాద్, ఎస్.ఐ అంజయ్య సిబ్బంది ఉన్నారు.



## చిదుగు గోవర్ధన్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు


**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం వరద వెళ్లి అంగన్వాడి పాఠశాలలో రాజన్న సిరిసిల్ల జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు చిదురు గోవర్ధన్ గౌడ్ పుట్టినరోజు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని అంగన్వాడి పాఠశాలలు పిల్లలకు పండ్లు, సీట్లు పంపిణీ చేసిన జిల్లా గౌడ సహకార కార్యదర్శి నాగుల సాంబయ్య గౌడ్. అనంతరం ఆయన మాట్లాడుతూ గౌడ కులస్తులకు నిరంతరం వెన్నంటి ఉంటూ చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మండలంలోని గౌడ కులస్తులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంఛార్జి ఎస్సి అభివృద్ధి అధికారిగా ఎం.విజయలక్ష్మీ

**సూర్య రాజన్న సిరిసిల్ల**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంఛార్జి ఎస్సి అభివృద్ధి అధికారిగా ఎం.విజయలక్ష్మీని నియమిస్తూ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఉత్తర్వులు జారీ చేశారు.ఈడి ఎస్సీ కార్పొరేషన్ గా విధులు నిర్వహిస్తూ జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారిగా అదనపు బాధ్యతలు నిర్వహించిన డాక్టర్ వినోద్ కుమార్ సొంత శాఖకు తిరిగి కేటాయించబడి జిల్లా నుండి రిలీవ్ అయ్యారు. ఈ నేపథ్యంలో జిల్లాలో ఎస్సీ శాఖ పరిపాలన సజావుగా జరిగేందుకు ఏ.ఎస్.డబ్ల్యూ.ఓ - ఎస్.సి.డి.డిగా విధులు నిర్వహిస్తున్న ఎం విజయలక్ష్మికి తాత్కాలిక ప్రాతిపదికన జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారిగా అదనపు బాధ్యతలు కేటాయిస్తున్నట్లు సందీప్ కుమార్ ఝ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఏఎస్పి శేషాద్రి రెడ్డికి సిపిఎం నాయకుల శుభాకాంక్షలు

**సూర్య వేములవాడ**



వేములవాడ డివిజన్ ఏఎస్పిగా బాధ్యతలు చెప్పట్టిన శేషాద్రి రెడ్డిని సిపిఎం పార్టీ డివిజన్ నాయకులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ శేషాద్రిని రెడ్డికిపుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా సిపిఎం పార్టీ వేములవాడ డివిజన్ నాయకులు, పట్టణ కార్యదర్శి ముక్తి కాంతా అశోక్, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జవాజి విమల, ఎగమటి ఎల్లారెడ్డి, గురజాల శ్రీధర్, సిపిఎం పార్టీ నాయకులు చిలుక బాబు, రామంచా అశోక్, ఎలిగేటి రాజశేఖర్, సిఐటియు నాయకులు, గుర్రం అశోక్, మల్యాల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు సమృద్ధిగా కురవాలని శివాలయంలో ఘటాభిషేకం

**- బ్రహ్మ సూత్రం కలిగిన శివలింగం**

**సూర్య గంభీరావుపేట**



వర్షాలు సమృద్ధిగా కురవాలని పాడి పంట గ్రామ ప్రజలు ఆయురా రోగ్యాలతో ఉండాలని గంభీరావుపేట మండల కేంద్రంలోని అతి పురాతన శ్రీ సీతారామచంద్రస్వామి ఉపాలయమైన శివాలయంలో శ్రీ మహా ఘటాభిషేకం నిర్వహించారు. గ్రామ పురోహితులు పార్థసారథి శర్మ సారథ్యంలో మహా ఘటాభిషేకం కొరకు గ్రామ ప్రజలు రైతులు భక్తులు వెంకటాద్రి చెరువు నుండి ఘటాలు (బిందెలు)తో బ్రహ్మ సూత్రం కలిగిన శివలింగానికి అభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పునర్నిర్మాణ కమిటీ ఆలయ చెర్మన్ మల్లుగారి నర్సయ్య గౌడ్, పత్తి స్వామి రాజ్ అక్క పెల్లి బాలయ్య నాగరాజుగౌడ్ దేవసాని కృష్ణ రైతులు గ్రామ ప్రజలు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## హ్యాండ్లూమ్ ఎక్స్ పోలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్


**సూర్య వేములవాడ**



హైదరాబాద్ లోని పద్మశాలి బాయ్స్ హాస్టల్ ఆవరణలో మంగళగిరి హ్యాండ్లూమ్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం హ్యాండ్లూమ్ స్పెషల్ ఎక్స్ పో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హ్యాండ్లూమ్ అంశాలపై ప్రసంగించారు.

## మానవత్వం చాటుకున్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

**సూర్య ముస్తాబాద్**



ముస్తా బాద్ మండల పర్యవేక్షణ లో భాగంగా జిల్లా కలెక్టర్ పోతుగల్ నుండి ముస్తా బాద్ వెళ్ళే క్రమములో చిన్న పాపకు ఫీడ్స్ రావడముతో తల్లి తండ్రులు బోరున విలపిస్తున్నారు.కలెక్టర్ తన వాహనాన్ని ఆపి ఆ పాపకు మెరుగైన వైద్యం అందించి సకాలములో పాపకు వైద్యము అందకపోతే చనిపోయే ప్రమాదము నుండి తప్పించినా జిల్లా కలెక్టర్ కు ముస్తాబాద్ మండల ప్రజలు ప్రశంసల వర్షము కురిపించారు.

## ట్రస్ట్ అధ్వర్యంలో ఏరియా ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్డు పంపిణీ

**సూర్య, వేములవాడ టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణానికి చెందిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్అధ్వర్యంలో ట్రస్టు సభ్యులు మారం కుమార్ జన్మది నోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో శుక్రవారం 80 మంది రోగులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్,గొంగళ్ళ రవికుమార్,పొలాస రాజేందర్, గొండ ప్రసాద్,పసుల శ్రీనివాస్ పాల్గొన్నారు

## ప్రభుత్వ న్యాయవాదికి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**సూర్య బోయినపల్లి**



వేములవాడ జూనియర్ సివిల్ కోర్ట్ ఇంచార్జ్ అసిస్టెంట్ ప్రభుత్వ న్యాయవాదిగా (ఏజీపీగా) బాధ్యతలు స్వీకరించిన పొత్తూరి అనిల్ కుమార్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన అక్కనపల్లి కరుణాకర్ తదితరులు.

## వేములవాడ ఏఎస్పీని కలిసిన గీస మధు యాదవ్

**సూర్య వేములవాడ టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ సబ్ డివిజన్ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి ని శుక్రవారం హ్యూమన్ రైట్స్ రాష్ట్ర సభ్యులు గీస మధు యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి,వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి చిత్రపటాన్ని అందచేసి,శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉదారతను చాటుకున్న మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

**-చిన్నారులకు రూ.35 వేలు ఆర్థిక సహాయం అందజేత**

**సూర్య, వేములవాడ టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణానికి చెందిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాథలైన చిన్నారులకు రూ.35 వేలు ఆర్థికసాయం అందజేసి ఉదారతను చాటుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి : జగిత్యాల జిల్లా, కొడిమ్యాల మండలంలోని తిప్పాయపల్లి గ్రామానికి చెందిన కొత్తపల్లి పూజ-కిషన్ దంపతులకు పదేళ్ల క్రితం వివాహం జరగగా వారికి మణిదీప్ (6), కూతురు దివ్యశ్రీ (2) చిన్నారులు ఉన్నారు. తల్లిదండ్రులు ఇద్దరూ కూలీ పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తున్న క్రమంలో దురదృష్టవశాత్తు అనారోగ్య కారణాలతో చిన్నారుల తల్లి పూజ 5 నెలల క్రితమే మృతి చెందగా, తండ్రి ఈనెల 2న అనారోగ్య కారణాలతో కిషన్ మృత్యువాత పడ్డాడు. తల్లితండ్రులు ఇద్దరూ కేవలం 5 నెలల వ్యవధిలోనే మృతి చెందడంతో మణిదీప్, దివ్యశ్రీలు ఇద్దరు అనాథలయ్యారు. సమాచారం అందుకున్న మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ వారు ట్రస్టు, ఇతర వాట్సప్ గ్రూపులలో పోస్టు చేయగా దాతలు మనవతా దృకృథంతో స్పందించి రూ. 35వేల రూపాయల వరకు విరాళాల రూపంలో అందగా, రూ. 35 వేల విలువగల చెక్కును కిషన్ కుటుంబ సభ్యులకు వారి ఇంటికి వెళ్లి అందజేయడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, బెజ్జంకి రవీందర్, గొంగళ్ల రవికుమార్, పొలాస రాజేందర్, గొండ ప్రసాద్, కోడిమ్యాల, తిప్పాయి పల్లికి సంబంధించిన పులి వెంకటేష్ గౌడ్, కోరండ్ల నరేందర్ రెడ్డి, ల్యాగల రాజేశం, దుబ్బాక శ్రీనివాస్, బొక్కెన కృష్ణకుమార్, దేవదాస్, కొత్తూరు స్వామి, బైరి వెంకటి, పరశురాం పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండలం వెంకట రావు పల్లీ సబ్ స్టేషన్ లో మెంటేనన్స్ ఉన్నందున వారి పరిధిలో గల గ్రామాలకు వెంకటరావుపల్లీ ,మల్లాపూర్, మానువాడ,నర్సింగాపూర్, కొత్తపేట,కొదురుపాక,వర్ధ వెల్లి , నీలోజి పల్లి, జగ్గారావుపల్లీ గ్రామాల్లో శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యహ్నాం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం జరుగుతుంది. వినియోగ దారులు సహకరించగలరు. విద్యుత్తు ఏఈ ప్రశాంత్ కోరారు.

## ది కరీంనగర్ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ పర్సన్ ఇన్చార్జి నూతన కమిటీ ఏర్పాటు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ది కరీంనగర్ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ పర్సన్ ఇన్చార్జి నూతన కమిటీని ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 8న జీవో విడుదల చేయడం జరిగింది.అర్బన్ బ్యాంక్ పాలకవర్గం పదవీ కాలం 2 నెలల కిందటే ముగియగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా పర్సన్ ఇన్చార్జి కమిటీని నియామకం చేయడం జరిగింది. అర్బన్ బ్యాంక్ చైర్మన్ గా కరీంనగర్ అదనపు కలెక్టర్ వ్యవహరించనుండగా, పర్సన్ ఇంచార్జి కమిటీ సభ్యులుగా డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ ఆఫీసర్ తో పాటు గడ్డం విలాస్ రెడ్డి, మడుపు మోహన్, ముక్క భాస్కర్, బీరం ఆంజనేయులు, మహ్మద్ కలీం ఖాన్, రేగొండ సందీప్, మూల లక్ష్మి రవీందర్ రెడ్డి, ఏ. విద్యాసాగర్, ఇ లక్ష్మన్ రాజు, ఎండీ. సమి యొద్దీన్, మంగి రవీందర్ లను సభ్యులుగా నియామకం చేశారు.

# సమస్యల పరిష్కారానికే శుక్రవారం సభ

## - మహిళలు బాగుంటేనే ఆ ఇల్లు బాగుంటుంది - ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక సౌకర్యాలు

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మహిళల సమస్యల పరిష్కారానికే అంగన్వాడీ కేంద్రాల్లో శుక్రవారం సభ కు శ్రీకారం చుట్టామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. మహిళల ఆరోగ్యం, భద్రతతో పాటు సమస్యల పరిష్కారానికి ఇందులో ప్రాధాన్యమిస్తామని తెలిపారు. శుక్రవారం కొత్తపల్లి మండలం మల్కాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సభ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు కుటుంబం కోసం ప్రతి రోజు హెల్తీ ఫుడ్ తీసుకోవాలని సూచించారు. మహిళలు బాగుంటేనే ఆ ఇల్లు బాగుంటుంది ఆ జిల్లా బాగుంటుందని పేర్కొన్నారు. జిల్లాలో వినూత్నంగా శుక్రవారం సభకు శ్రీకారం చుట్టామని, అంగన్వాడీ కేంద్రాలను గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. తద్వారా సరైన సమయానికి పోషకాహారం లభించడంతోపాటు వైద్యపరంగా సూచనలు, సలహాలు అందుతాయని పేర్కొన్నారు. మహిళల ఆరోగ్య భద్రతతో పాటు వారి సమస్యల పరిష్కారానికి శుక్రవారం సభ వేదికగా నిలుస్తుందని తెలిపారు. చిన్నారులు మహిళల సంపూర్ణ ఆరోగ్యానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని చెప్పారు. గర్భిణులకు సాధారణ ప్రసవాలు జరిగేలా యోగాతోపాటు సరైన సూచనలు, సలహాలు వైద్య సిబ్బంది అందిస్తారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సర్కారు అత్యాధునిక సదుపాయాలను కల్పిస్తున్నదని పేర్కొన్నారు. ప్రైవేటు దీటుగా పనిచేస్తున్నాయని, ప్రజలంతా వీటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. గర్భిణీలు ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లి డబ్బును వృధా చేసుకోవద్దని, ప్రభుత్వాసు పత్రులను వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి పేదలు ఇబ్బందులు పడవద్దని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల వైద్య సేవలు స్కానింగ్ లు, పరీక్షలు చేస్తారని తెలిపారు. మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసుకోవద్దని, పోషకాహారం తీసుకోవాలని సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వల్ల అనారోగ్య సమస్యలు దరిచేరవని పేర్కొన్నారు. అందరూ తమ ఇంటితోపాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దోమల నియంత్రణకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఆరోగ్య పరమైన సమస్యల పరిష్కారంతోపాటు సమాజంలో నెలకొన్న వివిధ రుగ్మతల నిర్మూల నకు శుక్రవారం సభ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. పిల్లల ఆరోగ్యంపై తల్లులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి సుజాత, ఎంపీడీఓ ప్రభు, సీడీపీఓ ఉమారాణి, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ సంపత్, మహిళా శక్తి కో ఆర్డినేటర్ శ్రీలత, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, సూపర్ వైజర్ అరుణ, టీచర్స్, వైద్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్ ఆశవర్కర్స్, మహిళలు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాల యజమానులు నిబంధనలు పాటించకుంటే చర్యలు

## - కలెక్టర్ సత్యప్రసాద్

**సూర్య మెట్‌పల్లి:-**

ఎరువుల దుకాణాల యజమానులు నిబంధనలు పాటించకుండా ఇష్ట రీతిగా అమ్మకాలు జరిపితే చర్యలు తీసుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మెట్‌పల్లి పట్టణంలోని ఎరువుల డీలర్ దుకాణాల్లో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ జిల్లా వ్యవసాయ అధికారితో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రైతులకు తప్పని సరిగా వారు కొన్న ఎరువులకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన రసీదు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఎరువులకు సంబంధించిన లైసెన్స్ అందరికీ కనిపించే



విధంగా ప్రదర్శించాలని, షాప్ లో, గోదాములో తనిఖీ నిర్వహించి అక్కడ ఉన్న ఎరువుల నిల్వ స్టాక్ బోర్డు లో ఉండాలని సూచించారు. ఎరువులకు సంబంధించిన ఓ ఫాం, స్టాక్ రిజిస్టర్, లైసెన్స్ అన్ని విధిగా పాటించాలని తెలిపారు. ఎరువులు విక్రయాలు పూర్తి ఆన్లైన్ విధానంలోనే ఈ - పాస్ మిషన్ ద్వారా మాత్రమే నిర్వహించాలని సూచించారు. ఈ పాస్ లోని నిలువ గోదాములోని నిల్వ ఎరువులతో సరిచూసి ఆన్లైన్ విధానంలోనే విక్రయాలు జరపాలని పేర్కొన్నారు. ఏ ఒక్కటి సరిగ్గా లేకపోయినా డీలర్ పైన కఠిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి వాణి, మండల వ్యవసాయ అధికారి నాగమణి, వ్యవసాయ అధికారి సాజిత్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి...

## - వైద్యులు అందుబాటులో ఉండి.సేవలందించాలి -కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

## -గంభీరావుపేట సీహెచ్ సీ ఆకస్మిక తనిఖీ

**సూర్య గంభీరావుపేట**

వైద్యులు అందుబాటులో ఉండి.. సేవలందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. గంభీరావుపేటలోని సీ.హెచ్.సీని శుక్రవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ



చేశారు. ఈ సందర్భంగా ఓపీ, ఐపీ, లేబర్ రూం, ఫార్మసీ, ల్యాబ్, టాయిలెట్స్, ప్రహరీ, జనరేటర్, డ్రైనేజీ పరిశీలించి, వైద్యులు, అధికారులకు పలు సూచనలు చేశారు. సీజనల్ వ్యాధుల కేసులు, వాటికి సంబంధించిన మందులు అన్ని అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. దవాఖానలో ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా? ఇంకా కావాల్సిన వసతుల పై ఆరాతీశారు. ఆయా పనులకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ



సీజనల్ వ్యాధుల నియంత్రణ, పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ పర్యటన లో డీ.సీ.హెచ్.ఎస్. మురళీధర్ రావు, డాక్టర్లు శ్రీనివాస్, సింధూజ, నర్సులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శాకంబరీ ఉత్సవాలు

## - నిమ్మకాయల మాలల అలంకరణలో దుర్గాభవానీ అమ్మవారు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ మండలం నగునూర్‌లోని శ్రీ దుర్గాభవానీ ఆలయంలో ఆలయ ధర్మాధికారి, వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆషాడ శాకాంబరీ ఉత్సవాలలోభాగంగా శుక్రవారం అమ్మవారికి



నిమ్మకాయల మాలలను అలంకరించారు. ఆలయ అర్చకులు అమ్మవారికి విశేష హారతులు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ వంగల లక్ష్మన్, కమిటి బాధ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందుతుని జీవిత ఖైదు

## -జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సూర్య రాజన్న సిరిసిల్ల**



హత్య కేసులో నిందుతునికి జీవిత ఖైదు,రెండు వేల రూపాయల జరిమాన విధిస్తూ సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్. ప్రేమలత శుక్రవారం తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఒక ప్రకటనలో తెలిపారు.తంగళ్ళపల్లి మండలం రాళ్లపేట గ్రామానికి చెందిన ఇలవేణి స్వప్నకి తన మరిది అయిన నవీన్ ల మధ్య తరచు గొడవలు జరుగుతుండేవని, ఈ క్రమంలో 2020 సెప్టెంబర్ 07న స్వప్న, నవీన్ ల మధ్య గొడవ జరిగిందని ఎస్పీ తెలిపారు. సప్న తండ్రి అయిన గీస రాములు గొడవను ఆపే ప్రయత్నం చేయగా కోపోద్రిక్తుడైన నవీన్ రాములు తలపైన పారతో బలంగా కొట్టాడని ఎస్పీ వివరించారు. తీవ్రంగా గాయపడిన రాముల్ని వెంటనే ఆసుపత్రికి తరలించగా మరునాడు చికిత్స పొందుతూ మరణించాడని తన ప్రకటనలో పేర్కొన్నారు.ఈ ఘటనపై తంగళ్ళపల్లి పోలీసులు కేసు నమోదు చేసి నవీన్ ని రిమాండ్ కు తరలించగా,అప్పటి సీ.ఐ సర్వర్ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారన్నారు. ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ నర్సింగరావు వాదించాగా, కోర్టు మానిటరింగ్ ఎస్.ఐ రవీందర్ నాయుడు ఆధ్వర్యంలో కానిస్టేబుల్లు నరేందర్, నవీన్ లు కోర్టులో 13 మంది సాక్షులను ప్రవేశపెట్టారని ఎస్పీ తెలిపారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో నిందితుడికి జీవిత ఖైదు, రెండు వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు ఆయన తెలిపారు.

# రాములోరి హుండీ ఆదాయం రూ. 7,23,433

**సూర్య, ఇల్లందకుంట**

అపర భద్రాదిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థాన హుండీలను శుక్రవారం పి సత్యనారాయణ, పరిశీలకులు, దేవాదాయ ధర్మాదాయ శాఖ కరీంనగర్ డివిజన్ వారి పర్యవేక్షణలో, ఆలయ ఈవో కందుల సుధాకర్ ఆధ్వర్యంలో లెక్కించారు. హుండీ లెక్కింపు ద్వారా మే 3 నుండి 70 రోజుల వరకు గాను రూ. 7,23,433 ఆదాయం వచ్చినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, మడిపల్లి వాలంటీర్లు, శ్రీ రాజరాజేశ్వరి సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.



# కలెక్టరేట్ ఎదుట బైఠాయించి ఎస్ఎఫ్ఐ ధర్నా

**- పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్**

**సూర్య జగిత్యాల**



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జగిత్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని శుక్రవారం ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ ముందు ధర్నా చేసి ఎవో కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగరపు రజినీకాంత్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు గడుస్తున్న ఇప్పుడు వరకు కూడా విద్యారంగంపై కనీసం సమీక్ష చేయక పోవడం విచారకరమన్నారు. అన్ని శాఖలు కేటాయించిన విద్యాశాఖకు మాత్రం ఎందుకు మంత్రిని కేటాయించలేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రములో విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ 2019 నుండి ఇప్పటి వరకు బకాయిలు పేరుకోని ఉన్నాయి. 2019- 2020 - 800 కోట్లు, 2020-2021 -2356 కోట్లు,2021-2022 - 2100.43 కోట్లు, 2022-2023 - 2958.14 కోట్లు మొత్తం 8214.57 కోట్లు రూపాయలు ఫీజుల బకాయిలు ఉన్నాయి.ప్రభుత్వం విద్యార్థులు ఆందోళనలు చేసినప్పుడు టోకెన్లు జారీ చేయడం తప్ప ట్రెజరీల నుండి ఒక్కరూపాయి కూడా నిధులు విడుదల చేయడం లేదు. ప్రైవేట్ యాజమాన్యాలు ఫీజులు రాలేదనే పేరుతో విద్యార్థులకు సర్టిఫికేట్స్ ఇవ్వడం లేదు. ఉన్నత చదువులకు వెళ్ళాలనే విద్యార్థులు తల్లిదండ్రులు సర్టిఫికేట్స్ కోసం వడ్డీలకు అప్పులు చేస్తున్న దుస్థితి తెలంగాణ రాష్ట్రంలో నెలకొంది అని ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాల యాజమాన్యాలు కూడా కళాశాల నడపడానికి బయట నుండి అప్పులు తెచ్చి నడుపుతున్న పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం బకాయిలు విడుదల చేయకపోవడంతో కళాశాలలు మూతవేసే పరిస్థితి ఉందని వాపోతున్నారు. తక్షణమే పెండింగ్ ఉపకార వేతనాలు విడుదల చేయాలి, సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు పెరిగిన ధరలకు 3500 చార్జీలు పెంచాలి ,అద్దె భవనంలో ఉన్న గురుకులాలు హాస్టల్లో సొంత భవనాలు నిర్మించాలి, ఎస్ సి,బిసి,ఎస్ టీ, నూతన కళాశా హాస్టల్స్ ఏర్పాటు చేయాలి,గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సరైన సమయానికి బస్ నడపలి, ఖాలుగా ఉన్న టీచర్ లెక్చరర్స్ పోస్టులను భర్తీ చేయాలి, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు సునీత, వినోద్, వినయ్, శేఖర్, మహేష్ రాకేష్, బంటి, అనిల్, అభిమన్యు తదితరులు పాల్గొన్నారు

# పెన్షనర్లకు సీఎం హామీ.

**సూర్య జగిత్యాల**



రాష్ట్రంలో పెన్షనర్ల సమస్యల పరిష్కా రానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తెలిపారు.శుక్రవారం అసోసియేషన్ కార్యాలయంలో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పెన్షనర్లకు సేవలందిస్తున్న జిల్లా,డివిజన్,మండల సంఘాల నేతలను మెమోంటో,పట్టు శాలువాలతో సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తమ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో కలిసి సత్కరించి వినతిపత్రం సమర్పించామన్నారు.ఉద్యోగుల,పెన్షనర్ల ఆరోగ్య పథకంను మెరుగుపరిచి ,అన్ని కార్పొరేట్ ఆసుపత్రులకు విస్తరింప జేయాలని,ప్రతి జిల్లాలో వెల్ నెస్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని,పీఆర్సీ లో 45 శాతం పైగా ఫిట్మెంట్ ఇవ్వాలని,ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని,పెన్షనర్ల కమ్యూటేషన్ ను 12 ఏళ్లకు కుదించాలని,హైదరాబాద్ లో ,జిల్లాల్లో పెన్షనర్ల భవనాలకు ప్రభుత్వ స్థలాలు కేటాయించాలని,తెలంగాణ ఉద్యమం లో పాల్గొన్న పింఛను దారులకు ప్రత్యేక ఇన్సెంటివ్ ఇవ్వాలని,తదితర సమస్యలను విన్నవించామన్నారు.వీటిని పరిశీలిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని జిల్లా,డివిజన్,మండల సంఘాల ప్రతినిధులకు వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,సహాయ అధ్యక్షుడు పి.సి.హన్మంత రెడ్డి,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాతం,ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు,ఎం.డి. యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు దిండిగాల విట్ఠల్,సత్యనారాయణ,బొబ్బటి కరుణ, జగిత్యాల అధ్యక్షుడు బి.రాజేశ్వర్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,మెట్ పల్లి అధ్యక్షుడు గంగాధర్,మల్యాల అధ్యక్షుడు ఎం.డి.యాకూబ్,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణ రావు వి పిచ్చోడి చేష్టలు...

**- ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**

**- పాత ప్రొసీడింగ్స్ ల తో ఆగమాగం చేస్తుండు..**

**సూర్య మెట్పల్లి:-**



కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు చేస్తు న్నవి పిచ్చోడి చేష్టలవలె ఉన్నాయని తన తండ్రి మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తిరుమల తిరుపతి దేవస్థానం డైరెక్టర్ గా ఉన్నప్పుడు దేవాలయాలకు మంజూరు చేయించిన నిధుల ప్రొసీడింగ్స్ పాత్రలతో గ్రామ గ్రామాలు తిరుగుతూ ప్రజలను ఆగం చేస్తున్నాడని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. శుక్రవారం ఆయన పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. తన తండ్రి విద్యాసాగర్ రావు తిరుమల తిరుపతి దేవస్థానం డైరెక్టర్ గా ఉన్నప్పుడు తిరుమల శ్రీవారిని దర్శించుకోవడానికి ఎందరికో తన లెటర్ ఫ్యాడ్ ద్వారా ఉచిత దర్శనం కల్పించాడని. అందులో కాంగ్రెస్ నాయకులు కూడా ఉన్నారని అన్నారు. దేవాలయాలపై ప్రేమతో దేవుళ్ళ పై భక్తితో నియోజకవర్గం లోని దేవాలయాలతో పాటు జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న దేవాలయాల అభివృద్ధికి టీటీడీ బోర్డు ద్వారా నిధులు మంజూరు చేయించాడని.ఎన్నికల కోడ్ వచ్చినందున ప్రొసీడింగ్స్ నిలిచి పోయాయని ఎన్నికల కోడ్ ముగిసినందున ప్రొసీడింగ్స్ వచ్చాయని అధికారులను బెదిరించి భయపెట్టి కృష్ణారావు ప్రొసీడింగ్స్ పాత్రలు తీసుకువచ్చి తాను మంజూరు చేయించినట్లు గా పంచుతున్నాడని ఇలా చేయడం సిగ్గుచేటని అన్నారు. కృష్ణ రావు ఇలాంటి చేష్టలు చేయడంతోనే ఎన్నికల్లో తండ్రి జువ్వాడి రత్నాకర్ రావు, అన్న జువ్వాడి నర్సింగ రావు లు ఓటమి పాలయ్యారని కాంగ్రెస్ నాయకులు బాధపడుతున్నారని అన్నారు. కృష్ణ రావు ఇలాంటి పనులు మానుకొని నియోజకవర్గానికి కావలసిన నిధులు మంజూరు చేయించి అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర్ రావు, మాజీ ఎంపీపీ మారు సాయి రెడ్డి,కౌన్సిలర్ బంగారు కాళ్ళ కిషోర్, ఏలేటి చిన్న రెడ్డి, తిరుపతి రెడ్డి తదితరులు ఉన్నారు.

# గురువులకు ఆప్యాయత తో ఘన సత్కారం.

**సూర్య,రాయికల్**



గురువును మించిన దైవం మరొకటి లేదు,గురువులే మాకు విద్యా ప్రదాతలు,మా భవిష్యత్తు కు మార్గ నిర్దేశకులు మీరు లేని లోటు మరువలేనిదని అంటూ..బదిలీ పై వెళ్లిన గురువులకు ఘనంగా వీడ్కోలు పలికారు చిన్నారి విద్యార్థులు.రాయికల్ మండలం రామాజీపేట ప్రాథమిక పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు శుక్రవారం ఘనంగా వీడుకోలు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన పాఠశాల ఉపాధ్యాయులు అనిత,సుజాత, కల్పన,రాధ లకు పాఠశాల ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం ఘన సత్కారాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ మాజీ సర్పంచ్, పాఠశాల మాజీ ఎస్ఎంసి కమిటీ చైర్మన్ వాసరి రవి మాట్లాడుతూ పాఠశాల పురోభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిదని,గ్రామంలో ఆంగ్ల మాధ్యమ పాఠశాల ప్రారంభానికి ఆజ్యం పోసింది ఈ గురువులేనని అన్నారు.పాఠశాల పై మమకారం,విద్యార్థులపై ఆప్యాయత గ్రామాభివృద్ధిలో పాలుపంచుకునే విధంగా తమ వంతు కృషి చేశారని ఆయన పేర్కొన్నారు.13 సంవత్సరాలుగా పాఠశాలలో విద్యార్థులకు బాల్యం నుండి ఓనమాలు నేర్పించి,విద్యార్థి విద్యాభివృద్ధికి బాటలు వేసిన గురువుల సేవలు ఎంతో విలువైనదని ఆయన అన్నారు.అనంతరం బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలకు గ్రామానికి విద్యార్థులకు చేసిన సేవలు గురించి వివరిస్తూ కన్నీటి పర్యంతమయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమకు విద్యా నేర్పిన గురువులు బదిలీపై వెళ్లడంతో కన్నీటితో వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ ఉపాధ్యాయులు వినోద్,సుమలత,నరేష్,జయదేవ్ వర్మ,రమేష్, అఖిల విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఓల్డ్ హై స్కూల్లో విద్యార్థులకు దంత వైద్య శిబిరం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ హై స్కూల్, భవిత పాఠశాల లోని వికలాంగుల విద్యార్థులకు ఎవిపిఆర్ డెంటల్ హాస్పిటల్ అధినేత డాక్టర్. శైలేందర్ రెడ్డి విద్యార్థులకు శుక్రవారం ఉచిత దంత పరీక్షలు నిర్వహించి మందులు, పేస్టులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు రోజుకు రెండుసార్లు బ్రష్ చేసుకొని పళ్ళను శుభ్రంగా ఉంచుకోవాలని అదేవిధంగా, పొగాకు గుట్కాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరాన్ని సందర్శించిన జగిత్యాల మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య డాక్టర్ శైలేందర్ రెడ్డి ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. చంద్రకళ, ఉపాధ్యాయులు, ఆనందరావు, సూర్య ప్రకాష్ పద్మ ,మల్లికార్జున్, సంజీవయ్య శ్రీనివాస్, విద్యాదేవి, అరుణ, మునీంద్ర, సురేందర్, హరిత పాల్గొన్నారు

# ఘనంగా జర్నలిస్ట్ నాయకులు కేకేఆర్ జన్మదిన వేడుకలు.

**సూర్య, రాయికల్**

ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియెషన్ జాతీయ అధ్యక్షులు కే.కోటేశ్వర్ రావు జన్మదిన వేడుకల సందర్భంగా రాయికల్ మండల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పండ్లు, బ్రేడ్ లు పంపిణి చేశారు,ఇట్టి సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి మాట్లాడుతు విలువలతో కూడిన జర్నలిజం చేస్తూ,మీడియా ద్వార అవినీతి పంతం పట్టిన మహా యోధుడు కేకే ఆర్ అని,గతంలో టివి ఛానల్స్ అమానుషంగా అప్పటి ఎపి ప్రభుత్వం బ్యాన్ చేసినప్పుడు, ఢిల్లీ గద్దె మీద జర్నలిస్ట్ ల హక్కులకై ,మీడియా స్వేచ్ఛ కోసం గర్జించి అప్పటి' ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నుండి ఆదేశాలు తీసుకచ్చి ఏపీలో మీడియా పై ఉక్కుపాదాన్ని తనం కలం తో ఎదిరించిన ధీరసాలి కేకేఆర్ అని అన్నారు.కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కడకుంట్ల జగదీశ్వర్ మాట్లాడుతు చిన్న ,మీడియా కేబులు ,పత్రికలను ఒకేతాటిపైకి తెచ్చి జర్నలిస్ట్ సమెక్యత కోసం నిత్యం శ్రమిస్తూ ఉంటారని,అనేక సేవలు చేస్తూ,పలు రంగాలలో సామజిక సేవకుల సేవలకు పట్టం కట్టి,రాష్ట్ర అవార్డు ఇచ్చిన మహొన్నత వ్యక్తి అయన అని,మీడియా జర్నలిజంలో నూతన ఒరవడి సృష్టించి సామజిక సమానత్వం పనిచేసే మహా నాయకులూ కేకేఆర్ అని సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాత్రికేయులు చింతకుంట సాయికుమార్,కళ్లెం శ్రీనివాస్,ఇమ్మడి విజయ్,గంట్యాల ప్రవీణ్ ,సయ్యాద్ రసూల్,మహమ్మద్ షాకీర్,మహమ్మద్ రషీద్,సమల్ల మహేష్ ,యాచమనేని కిరణ్ రావు ,పడాల రమేష్ తదితరులు పాల్గోన్నారు.



# మహిళా సాధికారతపై అవగాహన

**సూర్య జగిత్యాల**

మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో మహిళా సాధికారత కేంద్ర బృందం జగిత్యాల రూరల్ మండలం తాటిపెల్లి గ్రామంలో శుక్రవారం జరిగిన అభ్యుదయ సమైక్య సంఘం మీటింగ్ కి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత గురించి, భేటీ బచావో బేటి పడావో పథకం గురించి, ఆడపిల్ల చదువు ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ల గురించి, మొబైల్ సోషల్ మీడియా దుష్ప్రభావం గురించి, బాల్యవివాహాల నిషేధ చట్టం మహిళ రక్షణ చట్టాల గురించి వివరించారు. హెల్ప్ లైన్ నెంబర్స్ గురించి కూడా వివరించారు. 100,112,181,14567,1098 సఖి సేవలు, అంగన్వాడి సేవలు, చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్స్ ,సీనియర్ సిటిజన్స్ రక్షణ చట్టం గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నరసమ్మ అధ్యక్షురాలు, వి వో ఏ హారిక మహిళా సంఘం సభ్యులు,మహిళా సాధికారత కేంద్ర బృందం .అశ్విని డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ బి గౌతమీ జెండర్ స్పెషలిస్ట్ గ్రామంలోని మహిళలు పాల్గొన్నారు.



# ఇంటి పరిసరాల్లో నీటిని నిల్వ ఉండకుండా చూసుకోవాలి

**- మున్సిపల్ కమిషనర్ మోహన్.**

**సూర్య మెట్పల్లి:-**



ప్రజలు ఇంటి పరిసరాల్లో నీటిని నిల్వ ఉండకుండా చూసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు. శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఐదవ వార్డు ఆరపెట లో దోమలు వ్యాప్తి చెందకుండా మురికి కాల్వల పై టేమో పాస్ స్ప్రే బ్లీచింగ్ పౌడర్ చల్లడం, వర్షపు నీరు నిల్వ ఉన్న చోట ఆయిల్ బాల్స్ వేయడాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లంక గంగాధర్, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ గుర్రం రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, టీఎంసీ సోమిడి శివ, నిజాం, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎర్పాటు చేసే ఉద్దేశం ఈ పాలకులకు ఉందా లేదా...

**- బిఆర్ఎస్ జిల్లా పార్టీ మాజీ అధికార ప్రతినిధి, మాజీ మీడియా సెల్ ఇంచార్జ్ గుంజపడుగు హరిప్రసాద్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణ తల్లి విగ్రహం ఎర్పాటు చెయ్యకపోతే ఉద్యమకారుల ఆగ్రహానికి గురికాక తప్పదని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్ నగర నడిబొడ్డులో తెలంగాణ ఉద్యమకారుల ఆద్వర్యంలో ఎర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహన్ని నగర పాలక సంస్థ అధికారులు వన్ టౌన్ ఎదురుగా ఉన్న జంక్షన్ ను అభివృద్ధి పేరుమీద చెప్పపెట్టకుండ తెలంగాణ తల్లి విగ్రహాన్ని అక్కడి నుండి తీసేసి ఇప్పటి వరకు అసలు అ విగ్రహం ఎక్కడ ఉందో చెప్పకుండా దాచిపెట్టారో లేదా అ విగ్రహం ఉందో లేదా లేక నగర పాలక సంస్థ అధికారులు అమ్ముకున్నరో స్పష్టంగా చెప్పకుండా తెలంగాణ తల్లి విగ్రహన్ని అవమాన పరుస్తున్నారని వారు అన్నారు. నగర పాలక సంస్థ అధికారులు చొక్కారావు విగ్రహాన్ని రాత్రి సమయంలో ఎర్పాటు చేసినారు అదే తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎందుకు ఎర్పాటు చెయ్యలేదో సమాధానం చెప్పాలి. కరీంనగర్ లో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి ఒక చరిత్ర ఉంది. తెలంగాణ ఉద్యమానికి కరీంనగర్ ఒక గుండెకాయ అయితే, కరీంనగర్ లో జరిగిన ఉద్యమానికి సజీవసాక్షి మన తెలంగాణ తల్లి విగ్రహం. ఈ విగ్రహాన్ని తెలంగాణ ఉద్యమకారులు తమ రక్తా చెమట చుక్కలతో ఎర్పాటు చేసుకున్నారు. దాని నిర్మాణంలో అనేక పోరాటాలు అప్పటి సమైక్య పాలకులతో చేసి పోలిస్ కేసులను సైతం ఎదుర్కొని మరి ఈతెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎర్పాటు చేసుకోవడం జరిగింది. అలాంటి చరిత్ర కలిగిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని కరీంనగర్ నగర పాలక సంస్థ అధికారులు ఎవ్వరికీ తెలుపకుండా ఇటు బిఆర్ఎస్ పార్టీకి గాని, లేదా తెలంగాణ



ఉద్యమకారులకు కానీ ఎలాంటి సమాచారం ఇవ్వకుండా రాత్రికిరాత్రే దొంగలవలే తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఉన్న చోటునుండి ఎత్తుకుపోయి అమ్ముకున్న చరిత్ర ఈ నగర పాలక సంస్థ కే చెల్లింది. ఇప్పటి వరకు తెలంగాణ తల్లి విగ్రహం ఎక్కడ ఉందో చెప్పండి అని నగర పాలక సంస్థ అధికారులను అడుగుతే ఈరోజుకు వారినుండి సమాధానం లేదు. మాజీ పార్లమెంటు సభ్యులు చొక్కా రావు విగ్రహంతో పాటే తెలంగాణ తల్లి విగ్రహాన్ని కనుక ఎర్పాటు చెయ్యకపోతే తెలంగాణ ఉద్యమకారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కరీంనగర్ నగర పాలక సంస్థ కార్యాలయాన్ని ముట్టడి చేస్తాం అని హెచ్చరించిన బిఆర్ఎస్ జిల్లా పార్టీ మాజీ అధికార ప్రతినిధి, మాజీ మీడియా సెల్ ఇంచార్జ్ గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.



## ఎల్ ఎస్ ఎఫ్ లో కోడింగ్ తరగతుల శిక్షణ ప్రారంభం

**సూర్య -కోరుట్ల**

కోరుట్ల పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ లో 6 వ తరగతి నుండి 9 వ తరగతి విద్యార్థులకు కోడింగ్ క్లాసులు శుక్రవారం ప్రారంభించడం జరిగినది. ఇట్టి కార్యక్రమం లో ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీ కోడ రీచ్ టెక్నాలజీ సీఈవోఅరుణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరు అయ్యి కోడింగ్ క్లాసెస్ ప్రారంభించారు. విద్యార్థులకు తమ కంపెనీ ద్వారా ఇంటెన్స్ షిప్ సర్టిఫికెట్ ఇస్తామని తెలిపారు. ఆ సర్టిఫికెట్ విద్యార్థులకు భవిష్యత్తులో ఉద్యోగరీత్యా ఉపయోగ పడుతుంది అని తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో స్కూల్ ఫౌండర్ %d% మేనేజింగ్ డైరెక్టర్ తుమ్మనపల్లి సత్యనారాయణ, కరెస్పాండెంట్ తుమ్మనపెల్లి కుమార్ మనోజ్, ప్రిన్సిపాల్ సిరికొండ గంగాధర్ ఉపాధ్యాయిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# యువత చెడు వ్యాసనాలకు దూరంగా ఉంటూ ఉన్నత లక్ష్యాలవైపు సాగాలి.

**-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ -గంజాయి నిర్మూలనకు యువత నడుం బిగించాలి.**

**-జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి దోస్తీ మీట్ - 2024 కబడ్డీ, వాలీబాల్ పోటీలు**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఉన్నత లక్ష్యాల వైపు సాగాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పిలుపునిచ్చారు. జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి దోస్తీ మీట్ – 2024 వాలీబాల్,కబడ్డీ పోటీలలో విజేతలకు ఆయన బహుమతులు అందించారు. శుక్రవారం పట్టణంలోని కాలేజ్ గ్రౌండ్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఎస్పీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తుయువత చేతిలో ఉంటుందని, చెడు వ్యసనాలకు అలవాటు పడి భవిష్యత్ నాశనం చేసుకోవద్దన్నారు. యువతను చెడు వ్యసనాలకు దూరంగా ఉంచాలని ఉద్దేశ్యంతో కమ్యూనిటీ పోలిసింగ్ లో భాగంగా జిల్లాలో యువతను క్రీడల వైపు ప్రోత్సహించేందుకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.



మాధకద్రవ్యాల వల్ల కలిగే అనర్థలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడానికి మండల స్థాయిలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దోస్తీ మీట్ – 2024 లో భాగంగా కబడ్డీ వాలీబాల్ పోటీలు నిర్వహించి, గెలుపొందిన జట్లకు జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. యువత చదువుతో పాటుగా అన్ని రంగాల్లో రాణించాలన్న ఎస్పీ, గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని, అదే స్ఫూర్తిని నిజ జీవితంలో కూడా అలవర్చుకుంటు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. క్రీడలలో పాల్గొనడం వల్ల శారీరకంగా,ఆరోగ్యం గా దృడంగా ఉండడంతో పాటు మానసికంగా ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటారని అన్నారు. నిజ జీవితంలో సమిష్టి కృషి తోనే విజయాలను సులువుగా చేరుకోగలమనే దానికి ఉదాహరణ క్రీడలని, క్రీడల్లో ఓటమి చెందిన వారు తమ లోపాలను సవరించుకొని ముందుకు వెళ్లడం అలవర్చుకోవాలని అన్నారు. జిల్లా స్థాయిలో జరిగిన వాలీబాల్ పోటీల్లో వీర్నపల్లి జట్టు, కబడ్డీ పోటీల్లో వేములవాడ రూరల్ చెట్టు మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య,డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు కృష్ణ,మొగిలి,శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ ఆర్.ఐ లు మాధుకర్, యాదగిరి, రమేష్ , ఎస్.ఐలు సిబ్బంది ,వ్యాయామ ఉపాధ్యాయులు,క్రీడాకారులు ఉన్నారు.

## రోడ్లపై గుంతలు పూడ్చాలని మున్సిపల్ కమిషనర్ కు హిందు వాహిని వినతి

**సూర్య జగిత్యాల**



జగిత్యాలలోని టవర్ సర్కిల్ లో నాలుగువైపులా పాత సిసి రోడ్లపై ఏర్పడ్డ గుంతలు పూడ్చివేయాలని హిందూ వాహిని నాయకులు శుక్రవారం మున్సిపల్ కమీషనర్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ గుంతల వలన చిన్న పిల్లలు స్కూల్ల సమయంలో వర్షం నీళ్ళు, నిల్వ ఉన్న నీళ్ల చిల్లి బట్టలు పాడవుతున్నాయన్నారు. చిన్న బండ్లు సైకిల్ మోటారు సైకిల్ ఆ గుంతలో పడి దెబ్బలుతగులుతున్నాయని వినతి పత్రం లో పేర్కొన్నారు. అక్కడ ఉన్న వ్యాపారస్తులకు నడిచి వెళ్లే వాళ్లకు చాలాఇబ్బందిగా మారిందని, రాబోయే వినాయక చవితి, దుర్గానవరాత్రి సందర్భంగా ఊరేగింపులు, నిమజ్జన కార్యక్రమాలు ఉంటాయి కావున గుంతలు పూడ్చాలన్నారు. ఈ కార్యక్రమంలో హిందువాహిని ప్రాంత సంపర్క ప్రముఖ వేముల సంతోష్, కైలాసపతి, విష్ణు, హరీష్,మహేష్, రాకేష్, ప్రతాప్, దశరథం పాల్గొన్నారు.

## కలెక్టర్ రాకతో ఎరువుల దుకాణాల మూత

**సూర్య- కోరుట్ల**

కోరుట్ల పట్టణంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అశోక ఆగ్రో ఏజెన్సీస్ఎరువుల దుకాణంలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. దీంతో పట్టణంలో ఉన్న మిగతా ఏడు ఎరువుల దుకాణ యజమానులు తమ దుకాణాలలో జిల్లా కలెక్టర్ తనిఖీలు నిర్వహిస్తారేమోనని ముందుగానే పసిగట్టి వారి దుకాణాలను మూసివేశారు. ఎరువుల కోసం వచ్చిన రైతులు దుకాణాలు మూసి ఉంచడంతో వెనుతిరిగి వెళ్లారు. దీంతో ఎరువుల దుకాణంలో రైతులను దుకాణ యజమానులు ఎంత మోసం చేస్తున్నారనేది తమకు అంతు చిక్కడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**సూర్య, కోరుట్ల టౌన్**

కోరుట్ల పట్టణంలోని కల్లూరు రోడ్ శనివారం విద్యుత్ వినియోగదారుల కు శుభాకాంక్షలు స్టేషన్ లో మరమ్మత్తుల దృష్ట్యా శనివారం ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి నిలిపి వేయనున్నట్లు ఎఈ ఒక ప్రకటలో తెలిపారు. ఇట్టి అంతరాయము నకు వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## పేకాట సవరం పై పోలీసుల దాడి...

**- ఐదుగురు అరెస్ట్, ముగ్గురు పరార్**

**సూర్య మెట్‌పల్లి:-**

పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేయగా ఐదుగురు పేకాట రాయుళ్లు పట్టుబడగా ముగ్గురు పరారైనట్లు సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని వేంపేట గ్రామ శివారులో కొందరు పేకాట రాయుళ్లు పేకాట ఆడుతున్నారని పక్క సమాచారంతో ఎస్సై చిరంజీవి తన సిబ్బందితో దాడి చేయగా. ముందుగా గమనించిన ముగ్గురు పారిపోగా పట్టుబడిన వేంపేట గ్రామానికి చెందిన పెంటపర్తి విజయసాగర్,జెల్ల శ్రీనివాస్ ఏలేటి విక్రమ్ రెడ్డి,పెంటపర్తి శ్రీనివాస్, అల్లూరి సురేందర్ లను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి ఐదు సెల్ ఫోన్ లు, 14 వేల రెండు వందల రూపాయలను స్వాధీనం చేసుకున్నామని, జెల్ల గంగాధర్, బర్ల సుధీర్, నర్స రెడ్డి అనే ముగ్గురు పారిపోయినట్లు సీ ఐ తెలిపారు. పేకాట రాయుళ్ల ను పట్టుకున్న ఎస్సై చిరంజీవి ని సీ ఐ అభినందించారు.

## గృహ జ్యోతి పథకంలో సవరణ చేసుకోవచ్చు

**సూర్య, కోరుట్ల టౌన్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన ఆరు గ్యారంటీలా పథకంలో భాగంగా గృహ జ్యోతి పథకంలో ఏమైనా సవరణలు ఉంటే చేసుకోవచ్చునని మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని కేవలం ప్రజా పాలన దరఖాస్తు చేసుకున్న వారు మాత్రమే సవరణ చేసుకోవచ్చని, ఆధార్ కార్డు, రేషన్ కార్డ్, ప్రజాపాలన దరఖాస్తుల రశీద్, కరెంట్ బిల్లు, తీసుకొని మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని ఆయనకు కోరారు.

## సర్టిఫికెట్ కోసం పడరాని పాట్లు.

**- యువకుడికి తప్పని తిప్పలు- కార్యాలయాలు చుట్టు ప్రదక్షిణలు.**

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



నిరుద్యోగ యువత జీవనోపాధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం టీజీపీ పథకంలో భాగంగా రూరల్ ఏరియా సర్టిఫికెట్ కోసం కార్యాలయాల చుట్టూ ప్రదర్శనలు చేసిన ఫలితం లేకుండా పోతుందని లబ్ధిదారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**నిరుద్యోగ యువకుడి ఆవేదన..**

కాల్వ శ్రీరాంపూర్ మండలం మల్యాల గ్రామానికి చెందిన మోడెం సందీప్ నిరుద్యోగ యువకుడు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సీఎం ఈజిపి పథకంలో వాహన లోన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని భావించాడు. ఇందు కోసం రూరల్ ఏరియా సర్టిఫికెట్ తప్పనిసరి కావడంతో సందీప్ గత వారం రోజులుగా తహసిల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా.. ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. రూరల్ ఏరియా సర్టిఫికెట్ మేము ఇవ్వలేమని మా పరిధిలో లేదని పంచాయతీ కార్యదర్శి చెపుతుండగా, అది మేము కూడా ఇవ్వలేమని తహసిల్దార్ కార్యాలయం ఉద్యోగులు తిప్పి పంపుతున్నారని వాపోయాడు. కార్యదర్శి ఇస్తారని తాసిల్దార్ కార్యాలయ ఉద్యోగులు, లేదు లేదు తహసిల్దార్ కార్యాలయంలోనే ఇస్తారని కార్యదర్శి చెబితే కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నానని సందీప్ తెలిపాడు. అసలు రూరల్ ఏరియా సర్టిఫికెట్ ఏ కార్యాలయంలో ఏ అధికారి ఇస్తారో తెలియడం లేదని అయోమయం లో పడ్డాడు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించి తనకు ఏదో ఒక మార్గం చూపాలని సందీప్ వేడుకుంటున్నాడు.

## యువతి ఆత్మహత్య

**సూర్య- కోరుట్ల**



పట్టణంలోని అన్నమయ్య గుట్ట ప్రాంతానికి చెందిన జన్నారపు రుచిత (19) సంవత్సరాలు అనే యువతీ శుక్రవారం ఉదయం ఇష్టం లేని పెళ్లి సంబంధం తమ తల్లిదండ్రులు మాట్లాడినారని ఇంట్లో ఎవరు లేని సమయంలో సీలింగ్ ఫ్యాన్ కు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని మరణించి నట్లు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. మృతురాలు మరణం పై కుటుంబ సభ్యులకు ఎవరిపై ఎలాంటి అనుమానం లేదు అని మృతురాలు తల్లి జన్నారపు రాజకుమారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## యూఎస్ సి నంబర్ సరిదిద్దడానికి ఎంపీడీవో ఆఫీసులో సంప్రదించాలి.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

విద్యుత్ కు సంబంధించి యు ఎస్ సి నంబర్ సరిదిద్దడానికి ఎంపీడీవో కార్యాలయంలో సంప్రదించాలని విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహజ్యోతి పథకంలో భాగంగా సర్వీసులకు సంబంధించి ప్రజా పాలన సేవ కేంద్రంలో యు ఎస్ సి నంబర్ మార్చడానికి ప్రభుత్వం కొత్త విధానం ప్రవేశపెట్టిందన్నారు. యూఎస్ సి నంబర్ తప్పుగా పడ్డ లబ్ధిదారుడు నివాసం మార్చుకున్నట్లయితే వారికి యు ఎస్ సి నంబర్ మార్చడానికి ఎంపీడీవో కార్యాలయంలో సంప్రదించాలని ఏఈ సూచించారు.

